జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | శుక్రవారం 5 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :170 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## లండన్ ఐ' తరహా రాజధానిలో


# 'అమరావతి ఐ'

### రూ. 547 కోట్లలో అమరావతిలో ప్రభుత్వ భవనాలు

### ఉపాధి పనులు 100 నుంచి 125 రోజులకు పెంపు

### ఏపీ కేబినెట్‌లో ఆమోదం

### వివరాలు వెల్లడించిన సమాచార శాఖ మంత్రి పార్థసారథి



**అమరావతి**

లండన్‌లోని ప్రసిద్ధ 'లండన్ ఐ' రాజధాని తరహాలో అమరావతిలో కృష్ణా నది తీరాన 'అమరావతి ఐ' పేరిట భారీ స్థాయిలో జియాంట్ అబ్జర్వేషన్ వీల్‌ను నిర్మించేందుకు సీఆర్‌డీఏ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రాష్ట్ర సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. 'అమరావతి ఐ" అనేది ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మించబోతున్న ఒక పెద్ద ప్రాజెక్టు. అక్కడ నిర్మించనున్న భారీ చక్రం పైకి వెళ్లినప్పుడు పర్యాటకులు అందులో కూర్చుని అమరావతి నగరాన్ని, నది అందాలను చుట్టూ ఉన్న పరిసరాలను చాలా ఎత్తు నుండి స్పష్టంగా చూడవచ్చు. ఇది మన రాజధానిలో పర్యాటకాన్ని పెంచడానికి, పర్యాటకులను ఆకర్షించడానికి ఒక ప్రత్యేకమైన ల్యాండ్‌మార్క్‌గా నిలవనుంది. రూ. 547 కోట్లతో రాజధాని అమరావతి నగరంలో అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ పరిధిలో సూపర్ బ్లాక్ 'ఊ'లో హైకోర్టు భవనంలో రూఫ్ టాప్ ఎలివేషన్లలో ప్రీకాస్ట్ ఫిన్స్, పార్కింగ్, సెక్యూరిటీ పెవిలియన్లు, వాటర్ బాడీలు, అంతర్గత రోడ్లు, సబ్‌స్టేషన్, జడ్జెస్ డ్రాప్--ఆఫ్ -- ఇతర పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాజధాని అమరావతి నగరంలో రాయపూడి గ్రామంలో నిర్మిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ, సెక్రెటరీ స్థాయి అధికారుల భవనాలకు - మిగతా3లో



### ప్రతిపక్షాల సమావేశానికి

## డీఎంకే దూరం

- 'ఇండి కూటమి'ని వీడుతోందా
- తమిళనాడులో కాంగ్రెస్, టీవీకే పొత్తుతో రగులుతున్న విభేదాలు
- తమ పార్టీ కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇచ్చి సమావేశానికి హాజరు కాబోమని ప్రకటించిన డీఎంకే
- లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవడానికి అనుమతించిన సచివాలయం



## దిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు

- ఎమర్జెన్సీ ఎగ్జిట్, వెంటిలేషన్ లేదట!
- మాలవీయా నగర్ అగ్నిప్రమాదంలో వెలుగుచూసిన కీలక విషయాలు
- ప్రమాద సమయంలో మూసి ఉన్న భవనం పైకప్పు



## మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

- నీట్ విద్యార్థిని బలవన్మరణంపై రాహుల్ స్పందన
- పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయి
- నీట్ విద్యార్థిని మరణం కేవలం బలవన్మరణం కాదు
- అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోరం
- నీట్ విద్యార్థినీ మరణంపై తీవ్రంగా స్పందించిన రాహుల్‌గాంధీ




### సికిల్ సెల్ అనీమియా నిర్మూలనపై

## ప్రత్యేక దృష్టి

**జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య వెల్లడి**

**అమరావతి**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలు, రాజ్యాంగ పరమైన రక్షణలు, ఉద్యోగుల సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహించామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య, సభ్యుల బృందం తెలిపారు. గిరిజనుల హక్కులను పరిరక్షించడం, - మిగతా3లో

## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?



- వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది.
- దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు
- డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది.
- జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టి యోచనలో ప్రభుత్వం


## బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల



- ఇటీవలే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది
- జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.
- దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# సైకిల్‌పై ప్రయాణిస్తా

- పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒక సంకల్పం చేద్దాం: చంద్రబాబు
- పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత
- రేపు సైకిళ్లు, ఈ-సైకిళ్లపై ప్రయాణిద్దాం
- ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటుదాం
- పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తా - 'ఎక్స్'లో సీఎం పోస్ట్



**అమరావతి**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. భూమి మన ఇల్లు-ప్రకృతి మన జీవనాధారమని అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దామని కోరారు. ఈ మేరకు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పచ్చదనం పెంపు, - మిగతా3లో



### భారత్‌లో ముగ్గురు

## ఎబోలా వైరస్

- అనుమానితుల గుర్తింపు
- ఆరోగ్య శాఖ అప్రమత్తం
- కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తం
- ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే
- కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపి
- ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ

### వెయ్యి రోజులు

# 'నవచేతన'

- చిన్నారుల జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే లక్ష్యం
- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**అమరావతి**

ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నవచేతన కార్యక్రమం ద్వారా వెయ్యి రోజుల పాటు పోషకాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గర్భధారణ నుండి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1,000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలమని పేర్కొన్నారు. ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివద్ధి - మిగతా3లో

# భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్

ప్రపంచవ్యాప్తంగా ఎబోలా ఆందోళనల నేపథ్యంలో భారత్‌లో నూ వైరస్ కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలో ఎబోలా వైరస్ అనుమానితులను గుర్తించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కాంగో, ఇథియోపియా, ఉగాండా దేశాల నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అభిజిత్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వ్యక్తుల ఆచూకీని గుర్తింపు, వారి పర్యవేక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, ఇప్పటివరకు వారిలో ఎవరికీ ఎబోలా సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొంది.

**భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ**

ఇదిలా ఉండగా కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మంగళవారం ఓ ప్రకటన చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని చెప్పింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వివరించింది. ఈ సందర్భంగా అధికారుల సాయం కోసం 1075 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని వివరించింది.

**ఎయిర్?పోర్టుల్లో కఠిన తనిఖీలు**

అంతేకాకుండా, భద్రత, ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా



ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కఠినమైన తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా దిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కఠిన తనిఖీలు చేపట్టారు. అలాగే సముద్ర ఓడరేవుల వద్ద కఠినమైన నిఘాను కొనసాగిస్తున్నారు. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలను తప్పనిసరి చేశారు. అంతేకాకుండా, ఎబోలా అనుమానిత కేసులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, ఆసుపత్రులను సిద్ధం చేశాయి.

మరోవైపు కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించినట్లు వెల్లడించింది. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు చెప్పారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా, ఒకరు మరణించారు. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది.

ఇదిలా ఉండగా, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. సూడాన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా అతడికి ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన వైద్యసిబ్బంది, అతన్ని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి జజవీదీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ప్రతిపక్షాల సమావేశానికి డీఎంకే దూరం

దిల్లీ వేదికగా జూన్ 8న జరగనున్న 'ఇండి' కూటమి భేటీకి డీఎంకే దూరంగా ఉండనుంది. ప్రతిపక్షాల ఐక్యతను చాటేందుకు ఇండి కూటమి నేతలు జూన్ 8న దేశ రాజధానిలో సమావేశం కానున్నారు. అయితే, తమిళనాడులో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో డీఎంకేకు సంబంధాలు క్షీణించాయి. ఫలితంగా ఈ భేటీకి డీఎంకే నేతలు దూరంగా ఉండనున్నారు. ఈ సమావేశంలో సుమారు 17 ప్రతిపక్ష పార్టీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ భేటీలో చట్టసభల లోపల, బయట అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజయ్ నేతృత్వంలోని టీవీకేతో చేతులు కలపడం డీఎంకేకు ఆగ్రహం తెప్పించింది. ఇరు పార్టీల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇండి కూటమి భేటీకి, డీఎంకే గైర్హాజరు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

మరోవైపు కూటమితో అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ సమావేశానికి హాజరవుతారని సమాచారం. ఆమెతో పాటు ఇటీవల దాడికి గురైన టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొనే అవకాశం ఉంది. వీరితో పాటు పలు రాష్ట్రాల సీఎంలు, సీనియర్ నేతలు సమావేశానికి హాజరుకానున్నారు.

**'మా కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇచ్చి'**

అయితే, తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు చేసిన ద్రోహానికి తమ పార్టీ కార్యకర్తలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని డీఎంకే తెలిపింది. "డీఎంకే పార్టీ కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, వాటికి గౌరవం ఇస్తున్నాం. ముఖ్యంగా కాంగ్రెస్ పాల్గొంటున్న సమావేశం కావడంతో జూన్ 8న దిల్లీలో జరగనున్న ఇండి కూటమి సమావేశంలో డీఎంకే పాల్గొనదు. అయితే, ఈ సమావేశానికి హాజరుకాకపోయినప్పటికీ, సమావేశంలో పాల్గొనే ఇతర పార్టీలు దేశ శ్రేయస్సుకు సంబంధించిన ఏవైనా అంశాలను ప్రస్తావిస్తే, వాటిపై ఎప్పటిలాగే తన గళాన్ని వినిపిస్తూనే ఉంటుంది" అని డీఎంకే పేర్కొంది.

**ఇకపై మేం ఇండి కూటమిలో భాగస్వాములం కాదు!**

మరోవైపు, తాము ఇకపై ఇండి కూటమిలో భాగస్వాములం



కాదని, అందుకే ఈ సమావేశానికి హాజరుకావడం లేదుని డీఎంకే నాయకుడు టీకేఎస్? ఇళంగోవన్ పేర్కొన్నారు. డీఎంకేతో తమ బంధాన్ని తెంచుకుంటున్నామని కాంగ్రెస్ స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని తెలిపారు.

"తాము టీవీకేతో కలిసి ముందుకు సాగుతున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా టీవీకేతోనే కలిసి పోటీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీని అర్థం వారు ఇకపై మాతో లేరని. అలాంటప్పుడు మేము ఇండి కూటమిలో ఎలా కొనసాగగలం? అందుకే మేము ఈ సమావేశానికి వెళ్లడం లేదు. కూటమిలో భాగంగా పోటీ చేసి గెలిచిన ఐదుగురు ఎమ్మెల్యేలు వారి వెంట ఉన్నారు. మేం వారికి ఒక రాజ్యసభ స్థానాన్ని కూడా కేటాయించాం. ఇన్ని చేసిన తర్వాత కూడా, ఆ ఎమ్మెల్యేలు కనీసం వచ్చి మా నాయకుడికి కృతజ్ఞతలు కూడా తెలుపలేదు. తాము టీవీకేతో వెళ్తున్నామని, ఇకపై డీఎంకేతో తమకు పొత్తు లేదని వారు ప్రకటించారు. సహజంగానే, ఇది మా కార్యకర్తల మనసులను తీవ్రంగా గాయపరిచింది. వారి గెలుపు కోసం మా కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. 28 నియోజకవర్గాల్లో వారు కాంగ్రెస్ అభ్యర్థుల కోసం శ్రమించారు. అందుకే మేం సమావేశంలో పాల్గొనం. అసలు ఇండి కూటమిలోని ఎన్ని పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయో వేచి చూద్దాం" అని ఇళంగోవన్ పేర్కొన్నారు.

**లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవనున్న డీఎంకే!**

ఇదిలా ఉండగా, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవడానికి డీఎంకేకు అనుమతి లభించింది. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం నుంచి అనుమతి లభించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామి కావటంతో డీఎంకే ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులో కాంగ్రెస్ తమ మిత్రపక్షం కానందున లోక్‌సభలో తమ ఎంపీల సీటింగ్‌ను మార్చాలని గతనెలలోనే లోక్‌సభ సెక్రటేరియట్‌ను డీఎంకే కోరింది.

# మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

నీట్ విద్యార్థిని బలవన్మరణంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేపదే జరుగుతున్న పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయని మండిపడ్డారు. మోదీ హయాంలో నాశనమైన విద్యా వ్యవస్థకు భారతదేశ యువ తరం మూల్యం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే నీట్ అభ్యర్థిని నీట్ అక్రమాలపై మానసికంగా ఒత్తిడికి గురై నాగపూర్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. "ఆకాంక్ష డాక్టర్ అయ్యి సమాజానికి సేవ చేయాలని ఆశపడింది. ఓ సాధారణ రైతు అయిన ఆమె తండ్రి, కుమార్తె కలను నిజం చేయడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 3లక్షల అప్పు తీసుకున్నారు. నాగపుర్‌లో ఆమె శిక్షణ తరగతులకు వెళ్లేందుకు వీలుగా తండ్రి వంటవాడిగా ఉద్యోగం చేశారు. ఓ తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు, కానీ నీట్ పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దయింది. పరీక్ష రద్దు కావటాన్ని తట్టుకోలేక ఆకాంక్ష బలవన్మరణానికి పాల్పడింది. ఆకాంక్ష మరణం కేవలం బలవన్మరణం కాదు, అది ప్రధాని మోదీ హయాంలో అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోర పాపం. ఇక ధర్మేంద్ర ప్రధాన్ విషయానికొస్తే? ఆయన ఈనాటికీ తన పదవిలో గట్టిగా పాతుకుపోయి ఉన్నారు. అవే పాత కమిటీలు, బదిలీలు, విచారణలు. సంస్కరణలు లేవు న్యాయం లేదు." ఇదిలా ఉండగా, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) నిర్వహించాల్సిన నీట్ (యూజీ) 2026 పరీక్షను మే 12న రద్దు చేశారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాల తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆరోపణలపై స్పందించిన ప్రతిపక్షాలు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్? చేశాయి. అయితే, నీట్? పరీక్షను తిరిగి జూన్ 21న మరోసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వ్యవహారంలో సీబీఐ అధికారులు ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఐదుగురి నిందితులకు జూన్ 2 వరకు ఉన్న కస్టడీని 15 వరకు పొడిగిస్తూ మంగళ వారం దిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మంగీలాల్ ఖటీక్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్, యశ్ యాదవ్, ధనుంజయ్ లోఖండేల జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ సీబీఐ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ అజయ్ గుప్తా అంగీకరిస్తూ తీర్పును వెలువరించారు. మరోవైపు, నీట్ యూజీ పునఃపరీక్షకు చదువుకోవడానికి పుస్తకాలు కావాలని కోరుతూ, పేపర్ లీక్ నిందితుడు యశ్ యాదవ్ దాఖలు చేసి న దరఖాస్తును మంగళవారం రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు నిందితుడి తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

**ప్రధాన సూత్రధారి నివాసం కూల్చివేత**

ఇక, నీట్-యూజీ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న రిటైర్డ్ ప్రొఫెసర్ పీవీ కులకర్ణి నివాసంపై మహారాష్ట్ర మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. బీడ్‌లోని షాహునగర్‌లో గతంలో తన పూర్వీకులు ఉన్న ఇంటి స్థలంలో నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఇటీవల పేపర్‌లీక్ వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో ఆ కట్టడంపై స్థానిక మునిసిపల్ అధికారులు దృష్టి సారించి సర్వే నిర్వహించగా, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆయనకు నోటీసులు జారీ చేశారు. అనంతరం బుల్డోజర్‌తో ఆ ఆక్రమణలను తొలగించారు.

## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?




**ఢిల్లీ:** పార్లమెంట్ ముందుకు మరోసారి డీలిమిటేషన్ బిల్లు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు మారాయి. డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, తమ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉంటే వ్యతిరేకించాల్సిన అవసరం లేదని డీఎంకె వర్గాలు అంటున్నాయి. డీఎంకే నేతలతో అంతర్గతంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వాజ్‌పేయి మంత్రివర్గంలో డీఎంకే భాగస్వామిగా ఉంది. తమిళనాడులో డీఎంకేకు కాంగ్రెస్ పార్టీ గుడ్‌బై చెప్పడంతో పరిణామాలు మారాయి. డీ లిమిటేషన్ బిల్లుకు పలువురు టీఎంసీ ఎంపీలు కూడా సహకరించే అవకాశం ఉంది. డీఎంకే, టీఎంసీ పార్టీలకు లోక్ సభలో 50 మంది ఎంపీలు ఉన్నారు. దేశవ్యాప్తంగా 50 శాతం లోక్ సభ, 50 శాతం అసెంబ్లీ సీట్లు పెంచేలా డీ లిమిటేషన్ బిల్లును రూపొందించారు. గత ప్రత్యేక సమావేశాల్లో 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. వర్షాకాల సమావేశాల తొలి వారంలో జేపీసీ నివేదికను వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ ప్రవేశపెట్టనుంది. రెండు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదనలు ఉన్నాయి

## బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల

ఢిల్లీ: బీజేపీ రాజ్యసభ సభ్యుల జాబితాను విడుదల చేసింది. మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీష్ అగర్వాల్, గుజరాత్ నుంచి రాజుభాయ్ శుక్లా, ముకేశ్ భాయ్ రత్వ, మాన్సింగ్, జితేంద్ర మేక్షి భాయ్, మణిపూర్ నుంచి శారదా దేవి, రాజస్థాన్ నుంచి ఆల్క గుర్జర్, సతీష్ పునియా ,ఒడిశా నుంచి దేభాషిస్ సమంతరే, లు పోటీ చేయనున్నట్లు పార్టీ ప్రకటించింది. కాగా ఇటీవలే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అదే రోజున ఫలితాలుంటాయి. దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ దాఖలుకు జూన్ 8 చివరితేదీ కాగా జూన్ 9న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 11 వరకూ విత్‌డ్రాకు సమయముంటుంది. జూన్ 20తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తోంది

## దిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు



దిల్లీ మాలవీయ నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదం దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. మంటలు చెలరేగినప్పుడు భవనం పైకప్పు మార్గం మూసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగానే లోపల ఉన్నవారు ప్రాణాలతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఇంకా అనేక లోపాలను కూడా అధికారులు గుర్తించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఘటన జరిగిన తర్వాత పోలీసులు గెస్ట్ హౌస్‌లోని గదుల్లో సోదాలు నిర్వహించి దాదాపు 50 నుంచి 60 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో సుమారు 30 పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

**దట్టమైన పొగ, ఊపిరాడకపోవడం వల్లే అత్యధిక మరణాలు**

ఇదిలా ఉండగా, దర్యాప్తు సమయంలో భవనం భద్రతా, మౌలిక సదుపాయాల్లో అనేక తీవ్రమైన లోపాలను కూడా అధికారులు గుర్తించారు. భవనం కిటికీలు, గ్లాసులు పూర్తిగా మూసివేసి ఉన్నాయని, ఫలితంగా పొగ బయటకు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అగ్నిప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తు, బేస్‌మెంట్‌లో ఉన్నవారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. దట్టమైన పొగ వల్ల ఊపిరి ఆడకనే అత్యధిక మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు. ఆ భవనంలో సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు లేవని, ఎమర్జెన్సీ ఎగ్జిట్? గేటు కూడా లేదని దర్యాప్తులో వెల్లడైంది. ఈ లోపాల కారణంగా పొగ భవనం అంతటా వేగంగా వ్యాపించిందని, తరలింపు ప్రయత్నాలకు తీవ్ర ఆటంకం కలిగించిందని పేర్కొంది. మంటలను అదుపులోకి తెచ్చిన తర్వాత కూడా గెస్ట్ హౌస్‌లోని గదులు అత్యంత వేడిగా ఉన్నాయని, ఇది మంటల తీవ్రతను సూచిస్తోందని తెలిపాయి. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా భావిస్తున్న కేసర్ సింగ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

**చట్టవిరుద్ధంగా హోటల్‌లో అదనపు అంతస్తులు నిర్మించిన యజమాని**

మరోవైపు ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేసిన దిల్లీ పోలీసులు మొత్తం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ జై మిశ్రాను పట్టుకునేందుకు 5 బృందాలు గాలిస్తుండగా మిగిలిన 5 బృందాలు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నాయి. బుధవారం హోటల్ యజమాని లవ్‌కేశ్ శర్మ అరెస్టుకు ముందు దేశం విడిచి పారిపోకుండా ఆయనతో పాటు ఆయన భార్యపై ముందస్తు చర్యగా పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. మొదట 2 అంతస్తులతో మాత్రమే హోటల్ ప్రారంభించిన యజమాని, ఆ తర్వాత చట్టవిరుద్ధంగా అదనంగా మరో రెండున్నర అంతస్తులను నిర్మించినట్లు విచారణలో తేలింది. మరోవైపు ఇప్పటివరకు ఐదుగురు మృతులను గుర్తించారు దర్యాప్తు అధికారులు. మిగిలిన బాధితుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని తెలిపారు. వారిని గుర్తించేందుకు పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మృతుల శరీరాలపై తీవ్రమైన కాలిన గాయాలు లేవని చెప్పాయి. ఘటనా స్థలంలో లభ్యమైన పాస్‌పోర్టుల ఆధారంగా విదేశీయుల గుర్తింపు ప్రక్రియను చేపట్టారు. ఆ గెస్ట్ హౌస్‌లో బస చేస్తున్న విదేశీయుల్లో అధిక శాతం మంది వైద్య వీసాలపై భారతదేశానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ గెస్ట్ హౌస్‌లో ప్రతి నెలా సుమారు 80 మంది విదేశీయులు బస చేసేవారని తెలిపాయి. నిబంధనల ప్రకారం, విదేశీ అతిథుల కోసం సి-ఫారమ్‌లను క్రమం తప్పకుండా నింపి ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఫ్రీ==హా)కు సమర్పించేవారు. సమర్పించిన తర్వాత, విదేశీయుల వివరాలు దిల్లీ పోలీసు వ్యవస్థలో కూడా నమోదు చేస్తారు. దిల్లీలోని మాలవీయ నగర్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 21 మంది మరణించారు. వారిలో 11 మంది విదేశీయులు ఉన్నారు. రక్షించిన 58 మందిలో 35 మంది చికిత్స పొందుతున్నారు. 19 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

# మెలియాపుట్టి మండల కేంద్రంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు సందర్భంగా వైయస్సార్సీపి నిరసన కార్యక్రమం....





**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి జూన్ 04** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు " నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు మండల వైయస్సార్సిపి శ్రేణులు ర్యాలీ చేపట్టి, మూడు రోడ్ల కూడలి వద్ద కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియ జేస్తూ,ఆందోళన చేపట్టారు. కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్లకార్డులు చూపిస్తూ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలాకి జయముని రావు, వైఎస్ఆర్సిపి మండల యూత్ అధ్యక్షుడు పరపటి రవికుమార్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఉద్దండపురంలో ఉపాధి శ్రామికులకు వెలంకాయల శ్రీను మజ్జిగ,బిస్కెట్లు పంపిణీ

**--పంపిణీలో పాల్గొన్న జనసేన నేతలు తుమ్మల శ్యాం కిషోర్,వెలంశెట్టి శ్రీను,బొడ్డా రాజు**



**అనకాపల్లి జిల్లా జూన్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**దనక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో ఎండ తీవ్రతతో ఉపాధి పనులు నిర్వహిస్తున్న శ్రామికులకు జనసేన పార్టీ నాయకులు మజ్జిగ,బిస్కెట్లను పంపిణీ చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు,పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి సూచనల మేరకు గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.జనసేన యువ నాయకుడు వెలంకాయల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, హైస్కూల్ మాజీ చైర్మన్ వెలంశెట్టి శ్రీను, బొడ్డరాజు తదితరులు పాల్గొన్నారు.వీబీ-జీ రాంజీ శ్రామికులకు మజ్జిగ,బిస్కెట్ ప్యాకెట్లు అందజేసి ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించారు.మండుటెండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ అందించి సేదతీర్చారు.ఈ సందర్భంగా యువ నాయకుడు వెలంకాయల శ్రీను,తుమ్మల శ్యామ్ కిషోర్,వెలంశెట్టి శ్రీను మాట్లాడుతూ పేదలు,శ్రామికుల సంక్షేమానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తరచూ మజ్జిగ,మంచినీరు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. గ్రామాభివృద్ధికి శ్రామికులు వెన్నెముకలుగా నిలుస్తున్నారని,వారి సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.యువ నాయకుడు వెలంకాయల శ్రీను మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు.గెడ్డం బుజ్జి నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన సమయంలో జనసైనికులు అందుబాటులో ఉంటారని తెలిపారు.శ్రామికులకు సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని,భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు మండుటెండలో తమను ఆదుకుని మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేసిన జనసేన నాయకులకు శ్రామికులు కృతజ్ఞతలు తెలిపారు.

# డోన్(ప్రజాజ్యోతిన్యూస్) జోన్ 4, రిపోర్టర్ కే శ్రీనివాసులు

**డోన్ గ్రంథాలయానికి త్వరలోనే కొత్త బిల్డింగ్ నిర్మిస్తాం,**



నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయాల చైర్మన్ తుగ్గిలి నాగేంద్ర డోన్ గ్రంథాలయాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు తనిఖీచేసి ప్రెస్ మీట్ పెట్టి చైర్మన్ తుగ్గిలి నాగేంద్ర మాట్లాడుతూ,డోన్ గ్రంథాలయం చాలా పాత బిల్డింగు ఉంది త్వరలో ఎమ్మెల్యే సహకారంతో గ్రంథాలయం కొరకు కొత్త బిల్డింగు నిర్మిస్తామని తెలిపారు, డోన్ యువతకు విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను, బుక్స్ చదివే ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు, ముఖ్యమంత్రి గ్రంథాలయము అభివృద్ధిలోకి రావాలని మాకు సూచనలు చేశారు అని తెలిపారు, నేను చైర్మన్ అయిన తర్వాత గ్రంథాలయ ఉద్యోగస్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ప్రభుత్వంలో పడిన ఇబ్బందులు ఇప్పుడు లేకుండా సరైన టైంలో జీతాలు ఇస్తున్నాం గ్రంథాలయాలను అన్నివిధాలుగా అభివృద్ధిలోకి తీసుకొస్తాం, చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి వ్యవస్థ ,ప్రతి పారిశ్రామికవేత్త, రైతులు, అందరూ ఆనందంతో ఉన్నారు, విద్యార్థులకు,అమ్మకు వందనం, ఉచిత గ్యాస్, మహిళలకుఫ్రీ బస్సుప్రయాణం ప్రతి ఒక్క పథకం కూటమి ప్రభుత్వం లోవిజయవంతంగా అమలు చేస్తున్నాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో డోన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు,

# నర్సింపేటలో తాగునీటి సమస్యకు చెక్..!

**కూటమి నాయకుల చొరవతో కొత్త బోర్‌వెల్ పనులకు శ్రీకారం -- గ్రామస్తుల్లో హర్షం**





**కూనవరం, జూన్ 4: ప్రజా జ్యోతి** వెంకటాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సింపేట గ్రామంలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు వేగంగా స్పందించారు. గ్రామ ప్రజల వినతితో కదిలిన అధికార యంత్రాంగం, కూటమి నాయకుల చొరవతో కొత్త బోర్‌వెల్ తవ్వకాలు మరియు పైప్‌లైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్థులు భీమయ్య, కన్నయ్య (పటేల్), బాలరాజు, వాణి తదితర మహిళలు మరియు గ్రామ పెద్దలు కూనవరం ఎంపీడీవోను కలిసి సమస్యను వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు నర్సింపేట గ్రామంలో కొత్త బోర్‌వెల్ తవ్వకాలు చేపట్టడంతో పాటు మడకం చిన్ని పైప్‌లైన్ ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రవి కిషోర్, గ్రామ శాఖ అధ్యక్షులు రవిచంద్ర ప్రసాద్, బూత్ ఇన్‌చార్జ్ ఆసు కన్నయ్య, మడకం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పరిటాల వెంకన్న, సోడే రమేష్, మేడం బాబు, కిచ్చా నవీన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భాను ప్రకాష్, సంబంధిత అధికారులతో పాటు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త బోర్‌వెల్ ఏర్పాటుతో గ్రామంలో తాగునీటి కష్టాలు తొలగిపోతాయని, శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు - శరవేగంగా



**ప్రజా జ్యోతి - రాజుపాలెం,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో గ్రామీణ ఉపాధి ఆమీ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎప్పటికప్పుడు అధికారులు ఏపీవో వెంకటేశ్వరరావు ఫీల్డ్ అసిస్టెంట్ నారపశెట్టి మహేష్ రైతుల పంట సాగు బడికి ఇబ్బంది లేకుండా జలధార వచ్చే కాలవలను మరమ్మతులు పూడక తీతలు జరిపిస్తున్నారు మరియు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్క శ్రామిక కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని ఆయన కోరారు అనంతరం పనిచేసే ప్రదేశాలలో త్రాగునీరు అందించాలని కూలి వేతనాలు మరియు లోటుపాట్లు ఏమన్నా ఉన్నాయా అని శ్రామికులు ను అడిగి తెలుసుకున్నారు 2 50 రూ ఉన్నది 290 రూ చేస్తామని భానుడి ప్రభావం అధికముగా ఉన్నందున ఉదయం 6 నుంచి 10లోపు పనులు పూర్తి చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే మాకు తెలియజేయాలని ఆయన కోరారు.

## కౌతాళం వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం



**కౌతాళం,జూన్ 04 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని కౌతాళం మండల హామీల అమలులో టీడీపీ కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం పార్టీ కార్యాలయం నుండి నిరసనగా బయలుదేరి బస్టాండ్ వరకు భారీ ర్యాలీతో ఆందోళన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంత్రాలయం శాసనసభ్యులు వై. బాల నాగిరెడ్డి వైఎస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద అచారి ఆధ్వర్యంలో నిరసన చంద్రబాబు హామీలపై ప్లకార్డుల ప్రదర్శన ఫ్లిప్ కార్డులతో నిరసన తెలిపిన,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. టీడీపీ సూపర్ సిక్స్ హామీలు,మేనిఫెస్టో ప్రతులను చించేసిన వైఎస్సార్సీపీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు సర్పంచులు ఎంఎ టిసిలు సామాన్య ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపర్తిలో ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేసిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జ

**--సీతా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు**



**కాకినాడ జిల్లా జూన్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న శ్రామికులకు శ్రీ సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సొంత నిధులతో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని శ్రామికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.శ్రామికులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాభివృద్ధి పనులు సమర్థవంతంగా సాగుతాయని పేర్కొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,ఎండల సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ కూలీల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,మండల తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట శ్రీధర్,మాజీ సొసైటీ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ ప్రజా జ్యోతి జూన్ 4 రిపోర్టం కే శ్రీనివాసులు,

**ప్రవేట్ ట్రావెల్స్ బస్సు సీజ్ చేసిన క్రాంతి కుమార్,**




డోన్ పట్టణానికి చెందిన వెంకట సాయి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును సీజ్ చేసిన ఎంవిఐ క్రాంతికుమార్. సాధారణ వాహనాల తని ఖీల్లో భాగంగా డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర హైవే లో బస్సు ధ్రువపత్రాలను పరిశీలించగా దొంగ నెంబరు ప్లేటుతో బస్సు తిరుగుతుండడమే కాక గతంలో ఈ బస్సు పై 4,14,250/- జరిమానా ఉన్నట్లు గుర్తించి మొత్తం 5,77,000/- రూపాయల జరిమానా విధించి బస్సును సీజ్ చేసి ఆర్టీసీ డిపోకు తరలించడం జరిగిందని ఎంవిఐ క్రాంతికుమార్ తెలిపారు.

## స్వచ్ఛభారత్ కార్మికులకు సకాలంలో కనీస వేతనాలు చెల్లించాలి....సిఐటీయూ




**గుంతకల్లు జూన్ 4 (ప్రజా జ్యోతి):** మండలంలోని గ్రామ స్వచ్ఛ భారత్ కార్మికులకు సకాలంలో కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంతకల్లు మండల గ్రామ స్వచ్ఛభారత్ కార్మికులతో గురువారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి స్వచ్ఛభార త్ కార్మికుల అనేక గ్రామాల నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ. గ్రామ స్వచ్ఛ భారత్ కార్మికు లకు కనీస వేతనాలు చెల్లిం చాలని, పనిముట్లు ఇవ్వాలని యూనిఫామ్, చెప్పులు, బట్టలు, నూనె వెంటనే అందించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల 5వ తారీఖు లోపల వేతనాలు చెల్లించాలని. రాజకీయ వేధింపులు ఆపా లని. కార్మికులకు ఐడెంటి కార్డులు వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాల ఆన్లైన్ చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, నాగన్న, వీరమ్మ లక్ష్మీనారా యణ, లక్ష్మీదేవి, రాజు, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ.

**సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (ప్రజా జ్యోతి)** పరిసరాల శుభ్రతతోనే దోమలను నివారించవచ్చని, బద్వేల్ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. పట్టణంలోని కోటవీధి యూ పి హెచ్ సి పరిధిలో, గురువారం పలు వీధులలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం బ్యానర్ చేతపట్టి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణ, మలేరియా నివారణ ,ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలి. దోమ పుట్టకూడదు, కుట్టకూడదు, పాటిద్దాం ,పాటిద్దాం, పరిసరాల శుభ్రత పాటిద్దాం, అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఈ మలేరియా వ్యతిరేకం మాసోత్సవం కార్యక్రమం ఈనెల 30 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు శుభ్రత, ఆరోగ్యం పై అవగాహన పరుస్తామన్నారు. రాబోయే రోజులలో దోమలు లేని ప్రదేశంగా మనమందరం తీసుకురావాలన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకటమ్మ ,హెల్త్ అసిస్టెంట్లు సొద్దల శ్రీరామయ్య, జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశాలు, ప్రజలు పాల్గొన్నారు.

## శుభోదయం కార్యక్రమం లో భాగంగా ఉపాధి హామీ కార్మికులతో జనసేన నాయకులు.

**రేగేటి షణ్ముఖరావు.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ఈరోజు శుభోదయం కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు రేగేటి షణ్ముఖరావు. మరియు జనసేన సీనియర్ నాయకులు నక్క క్రాంతికుమార్. మరియు శుభోదయం మిత్ర బృందం. కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులతో వాళ్ల యొక్క కష్టసుఖాలను తెలుసుకోవడం జరిగింది. రానున్న పంచాయతీ ఎన్నికల్లో నేను అనగా షణ్ముఖరావు పోటీ లో ఉంటానని గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ సమక్షంలో మీ యొక్క కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని గ్రామదేవతకు ప్రమాణం చేస్తూ సుమారు 250 మంది ఉపాధి కార్మికులకు షణ్ముఖరావు హామీ ఇవ్వడం జరిగింది.

## అమృతాపురం గ్రామంలో రీ సర్వే ప్రారంభం



**హాలహర్వి జూన్ 4 (ప్రజాజ్యోతి)** హాలహర్వి మండలంలోని అమృతాపురం గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భూ రీ సర్వే ప్రాజెక్టు భూ రీ సర్వే గురు వారం ప్రారం భమైంది. వీఆ ర్వోలు రాఘ వేం ద్ర స్వామి, తిప్పన్న సర్వేర్లు భాను ప్రసాద్, విశ్వనాథ్ క్షేత్రస్థాయికి చేరుకొని భూ రీ సర్వే భూమి పూజ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతుల భూములకు డిజిటల్ రక్షణ కల్పించడమే లక్ష్యంగా ఆధునిక డ్రోన్లు, రోవర్స్ , రోబోటిక్ సాంకేతికతో సరిహద్దులను పక్కగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తలారి గోపాల్, బసవరాజు ,అనుమప్ప, గాది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షుడిగా వల్లంకొండు వెంకటరమణ నియామకం






**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 04 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షుడిగా బద్వేల్ పట్టణానికి చెందిన వల్లంకొండు వెంకటరమణ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో, మహాసభ గౌరవ చైర్మన్ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ?ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కె.వి. సుబ్బారావు, సీనియర్ అడ్వకేట్ మరియు మాజీ జిల్లా సంఘం అధ్యక్షులు పి.వి.ఎన్. ప్రసాద్ ల నేతృత్వంలో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నూలులో మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారికి పూలగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. టి.జి. వెంకటేష్ సమక్షంలో మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షుడిగా వల్లంకొండు వెంకటరమణ పేరును అధికారికంగా ప్రకటించారు, అనంతరం నూతన అధ్యక్షులు వెంకటరమణతో పాటు పలువురు నేతలు టి.జి. వెంకటేష్, ఇల్లూరి లక్ష్మయ్య లకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. వల్లంకొండు వెంకటరమణ నియామకం పట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఆర్యవైశ్య మహాసభ రూరల్ అధ్యక్షులు గా నియమితులైన వల్లంకొండు వెంకటరమణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్రస్థాయి నాయకులకు, జిల్లా నాయకత్వానికి, పెద్దలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతి మండల స్థాయిలోని ఆర్యవైశ్యులందరినీ కలుపుకుంటూ త్వరలోనే ఒక బలమైన నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల ?సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడ, ఏ మండలంలో ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సమాజ సేవా కార్యక్రమాల్లో రూరల్ విభాగాన్ని ముందుంచడమే తమ లక్ష్యం అన్నారు,రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుల ఆదేశాల మేరకు.. గతంలో కంటే మరింత విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రూరల్ పరిధిలో ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వాన్ని గణనీయంగా పెంచి, సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లా పెద్దలతో కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణం నుండి తుమ్మలపెంట సురేష్ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తులసి వెంకట శివ నారాయణ, ప్రముఖ విద్యావేత్త సి.వి. నాగేశ్వరరావు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, మైదుకూరు నుండి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిశెట్టి ప్రసాద్, మైదుకూరు ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు దొంతు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ నిరసన ప్రదర్శన







**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 4.** పాలకొల్లులో ని గాంధీ బొమ్మల సెంటర్ వద్ద నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంఛార్జి గుడాల శ్రీ హరి గోపాల రావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెన్ను పోటు కు రెండు ఏళ్ళు నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల తర్వాత పక్కన పెట్టేసారన్నారు. సూపర్ సిక్స్ హామీలను అరా కొరా అమలుచేసారన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల 1500 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన చంద్రబాబు అది ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఆడబిడ్డ నిధి పథకం అటకెక్కించారన్నారు. పింఛను 50 ఏళ్లకే ఇస్తామని చెప్పిన హామీ ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ఆరోగ్యశ్రీ ని అనారోగ్య శ్రీగా మార్చారన్నారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఇచ్చిన హామీల కంటే ఎక్కువ అమలు చేశారన్నారు. వైస్సార్సీపీ ని గొడ్డలి పార్టీ అని అంటూ ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరని ప్రజలకు వైసీపీ చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలు వైసీపీ అంటే ఉంటారని కర్రా జయసరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ పరిశీలకులు పేరిచర్ల నరసింహారాజు టౌన్ ప్రెసిడెంట్ కోరాడ శ్రీను, మాజీ ఎమ్ ఎల్ సి మేకా శేషు బాబు ప్రభుత్వ వైఫల్యాల పై మాట్లాడారు. వైఎస్ఆర్సీపీ మహిళా నాయకులు,శిడగం రమణ, గంగి రెడ్ల హైమావతి, రొక్కాల మేరీ, ఆదిలక్ష్మీ, పసుపులేటి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం చెల్లించాకే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి







**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**లక్కిరెడ్డిపల్లి జూన్ 04 ప్రజా జ్యోతి** నేషనల్ హైవే ఎన్‌హెచ్-440 రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించిన తరువాతే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నాయకులతో కలిసి కూల్చివేసిన ఇళ్లను పరిశీలించిన ఆయన బాధిత కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందస్తు సమాచారం లేకుండా ప్రజల ఇళ్లను తొలగించడం అన్యాయమని అన్నారు. ఇల్లు కోల్పోయిన కుటుంబాలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, నేషనల్ హైవే అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి బాధితులకు తగిన నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని కోరారు. అంతేకాకుండా, పరిహారం అందని కుటుంబాల జాబితాను వెంటనే సిద్ధం చేసి పారదర్శకంగా చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సిపిఐ తరఫున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మైనింగ్ మాఫియా దోపిడీపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**1/70 చట్టం ఉల్లంఘనలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ నిఘా**

**ఆశ్రమ పాఠశాలల రేషనలైజేషన్ ఉత్తర్వులను రద్దు చేయాలి**

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం సమర్పణ**






**ఎటపాక, జూన్ 04 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతాలలో సాగుతున్న బినామీ మైనింగ్ దోపిడీ, 1/70 చట్టం ఉల్లంఘనలు, గిరిజన విద్యావ్యవస్థ నిర్వీర్యంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. గురువారం విజయవాడ పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్‌ను పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై సమగ్ర వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏజెన్సీలో అమాయక ఆదివాసీల పేర్లతో గిరిజనేతర మైనింగ్ మాఫియా కోట్ల రూపాయల ఖనిజ సంపదను దోచుకుపోతోందని ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోకపోగా, ప్రశ్నించిన ఆదివాసీలపైనే తప్పుడు కేసులు బనాయి స్తున్నారని మండిపడ్డారు. అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై ఐటీడీఏ పరిధిలో అక్రమ కట్టడాలు, రిసార్టులకు అనుమతులిస్తున్నారని, వాటిని తక్షణమే తొలగించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల విలీన కుట్ర ఆపాలి అని రేషనలైజేషన్ పేరుతో గిరిజన ఆశ్రమ పాఠశాలలను మూసివేసే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భౌగోళిక పరిస్థితులను పట్టించుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆదివాసి పిల్లలు చదువుకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 1400 వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని, గ్యాస్ సౌకర్యం లేక కట్టెల పొయ్యిలపై వంటలు చేయాల్సి వస్తోందని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పరిషత్ నాయకులు, ఆదివాసి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎండీఎస్ ద్వారా పశుసంపద అభివృద్ధి రైతులకు అవగాహన



**రామాపురం జూన్ 04 ప్రజా జ్యోతి** రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామంలో గౌరవ డీపీఎం శ్రీ వెంకట మోహన్ గారు మరియు మార్కెటింగ్ థీమాటిక్ లీడర్ శ్రీ విజయ్ కుమార్ గారు పీఎండీఎస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సీడ్ పెల్లెటైజేషన్ (విత్తన గుళికల తయారీ) విధానం, దాని ప్రాముఖ్యత మరియు ప్రయోజనాల గురించి వివరించారు. విత్తనాలకు జీవామృతం, మట్టి మరియు ఇతర సహజ పదార్థాలతో పూత వేయడం ద్వారా మొలక శాతం పెరగడంతో పాటు మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయని తెలిపారు. అనంతరం రైతు శ్రీమతి శ్యామల గారి వ్యవసాయ క్షేత్రంలో పీఎండీఎస్ విత్తనాలను విత్తడం జరిగింది. తదనంతరం పీఎండీఎస్ మేత క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన అధికారులు, పీఎండీఎస్ ద్వారా ఏడాది పొడవునా పశువులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన మేత అందుబాటులో ఉంటుందని, మేత కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పశుసంపదను సంరక్షించడంలో పీఎండీఎస్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అలాగే పశుపోషణ వ్యయాలు తగ్గడం, పాల ఉత్పత్తి పెరగడం, పశువుల ఆరోగ్యం మెరుగుపడడం, నేల సారవంతత పెరగడం, జీవవైవిధ్యం అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు రైతులకు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు





**వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన.**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 4,** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు గారి పిలుపుమేరకు ఆచంట నియోజకవర్గం లోని ఆచంట పెనుగొండ పెనుమంట్ర పోడూరు మండలాలలో గురువారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరిపారు. ఆచంట లో వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద , పెనుగొండలో గాంధీ బొమ్మల సెంటర్లోను పెనుమంట్రలో వై యస్ రాజశేఖర్ రెడ్డి గవిగ్రహం వద్ద, పోడూరు మండలం పోడూరు లో వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిరసన ప్రదర్శనలు జరిపారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్లను ఆవిష్కరించారు. మండల ప్రధాన కేంద్రాలలో ప్రధాన కూడలిలో టిడిపి మేనిఫెస్టో బాబు పవన్ సంతకాలు చేసిన బాండ్లు పత్రిక ప్రకటన కాపీలు దహనం చేశారు.. ఈ కార్యక్రమం లో భాగంగా జూన్ 8 9 తేదీలలో నియోజకవర్గ కేంద్రాలలో వెన్నుపోటుకు రెండేళ్ల పేరుతో టౌన్ హాలు సదస్సులు జరుగుతాయని జూన్ 12 వరకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని వైస్సార్సీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసిలు ఎంపీపీలుర్వ సర్పంచులు ఎంపీటీసీలు బూత్ కన్వీనర్స్ గ్రామ ఇన్చార్జులు పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర మరియు జిల్లా వివిధ హోదా కలిగిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దమట్టపల్లి నర్సింగపేట రోడ్డు సాధనకు అఖిలపక్ష సమావేశం!..



**నరకప్రాయంగా మారిన రహదారి!..**

**16 గిరిజన గ్రామాలకు తప్పని తిప్పలు!..**

**4 రోజుల్లో ములకనపల్లి,కుందులూరులో అఖిలపక్ష భేటీ!..**

వి.ఆర్.పురం,జూన్4(ప్రజాజ్యోతి ప్రతినిధి) మండలంలోని పెద్దమట్టపల్లి,గ్రామంనుండి నర్సింగపేట,గ్రామంవరకు ఉన్న రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, యుద్ధప్రాతిపదికన రోడ్డునిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సమావేశంఏర్పాటుచేయడం జరిగిందని,సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,వెల్లడించారు. ములకనపల్లి,పంచాయతీగల ములకనపల్లి,గ్రామంలోగురువారం,ముఖ్యనాయకులసమావేశ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయేనాలుగు రోజులలో ములకనపల్లి, కుందులూరు, పంచాయతీలపరిధిలోని గ్రామ పెద్దలు,వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకుల తోకలిసిఈప్రత్యేక సమావేశాన్నినిర్వహిం చనున్నా మన్నారు. ప్రస్తుతం ఈరహదారి నరకానికి నకలుగా మారిందని స్థానికులు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. గతప్రభుత్వ నిర్వాకం, నిర్లక్ష్యం కారణంగా గడిచిన ఏడేళ్లుగా ఈప్రాంత ఆదివాసీలు పడుతున్న నరకయాతన వర్ణనాతీతంగా మారిందని,ఆరోపణలు చేశారు. గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణించలేక గర్భిణులు, రోగులు,పాఠశాల విద్యార్థులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రాకపోకలుసాగిస్తున్నారని. ఈ దారుణమైన రోడ్డుపరిస్థితువల్ల దాదాపు16గిరిజన గ్రామాలకు శాపంగా మారిందనివిమర్శలు చేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని విమర్శించారు. ?గిరిజనుల విముక్తికై పోరాటం? ఈరోడ్డు కష్టాల నుండి గిరిజనగ్రామాలకు శాశ్వత విముక్తి ప్రసాదించడమే లక్ష్యంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించి,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పెద్దఎత్తున ఉద్యమించాలని నిర్ణయించారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పెద్దమట్టపల్లి- నర్సింగపేట రహదారి నిర్మాణాన్ని తక్షణమే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# రోడ్లపైన చెత్త వేస్తే 500రూ/జరిమానా






**ప్రత్యేక అధికారి బి. కృష్ణారావు**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.శ్రీకాకుళం** పాతపట్నం మండలంలోని కాగువాడ గ్రామంలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయ అధికారుల సమక్షంలో గురువారం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని రహదారులు, కాలువలు మరియు బహిరంగ ప్రదేశాలను శుభ్రపరిచి పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు. అలాగే చెత్తను బహిరంగప్రదేశాలలో వేసినచో500,జరిమాన విధించడం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, ఎస్సీ, సమత, ప్రత్యేక అధికారి బి, కృష్ణ రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కనకల నవీన్ ,ఈ వో పి ఆర్ డి,మరియు మాజీ సర్పంచ్ నల్లిజగదీశ్వరరావు యువ నాయకులు నల్లి పైడి నాయుడు, నల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు పొడవడం చంద్రబాబు నైజం





**వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా జ్యోతి చెన్నూరు జూన్ 4** వెన్నుపోటు పొడవడంలో ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నైజం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం మాజీ శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు గురువారం చెన్నూరులో వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను ఎప్పుడూ మోసగిస్తూ ఉంటాడని, ప్రజలకు ఎప్పుడు న్యాయం చేయలేదని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయడంలో విఫలమైనదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పదవీకాలంలో కాలంలో ఒక గృహం మంజూరు చేయలేదని, పెన్షన్ కానీ మంజూరు చేయలేదని, సూపర్ సిక్స్ ఫలమైనారని ఆయన విమర్శి ఉంచారు, రెండేళ్లు కాలంలో" ఆరు లక్షల పింఛను తొలగించిన దారుణమని అన్నారు. తెలుగుదేశం పార్టీ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అని తప్పు పట్టారు నిరుద్యోగులకు 3000 భృతి, మహిళలకు 1500 నెల . మోసం చేశారని ఆయన అన్నారు. ఈనెల 12వ తేదీన కమలాపురం జరిగే నిరసన ర్యాలీకి కార్యకర్తలు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం తెలుగుదేశం మేనేబుల్ పత్రం పత్రాలను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్, ముదిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, తుంగ చంద్ర యాదవ్ మండల వైస్ ప్రెసిడెంట్ ఆర్ ఎస్ ఆర్( చిన్న) కార్తీక్ రెడ్డి, ఎస్వి నారాయణరెడ్డి , అన్వర్, మహమ్మద్ రబ్, మహిళా నాయకురాలు భాగ్యమ్మ, ఎంపిటిసి చంద్ర, ఉమామహేశ్వర్ రెడ్డి, టి ఎన్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్ కి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తేనే సురక్షిత ప్రయాణం

**-- ఎస్సై మధుసూదనరావు.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా శ్రీకాకుళం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అభయం హెల్మెట్ బ్యాంక్" కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతోంది. సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా పాతపట్నం ఎస్సై మధుసూదనరావు వాహనదారునికి హెల్మెట్‌ను అందించి, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను రక్షించుకోవచ్చని వివరించారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అధిక వేగంతో ప్రయాణించరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించి కుటుంబ సభ్యుల వద్దకు క్షేమంగా చేరుకోవాలని కోరారు. "హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం -- ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా ధరించండి" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. అలాగే హెల్మెట్ తీసుకున్న వివరాలను అభయ యాప్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

**ప, గో జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనుగు, రవికుమార్**



**వేలేరుపాడు :04 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** ఇటీవల అగ్ని ప్రమాదంలో మరణించిన వలగాని సావిత్రి,సిగా పూలమ్మ ల కుటుంబ సభ్యులను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,ద్వారకా తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయ బోర్డు మెంబెర్ గడ్డమనుగు రవికుమార్ లు పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది, ఈ ప్రమాదం ప్రమాద వషాత్తు జరిగింది కాదు అని వారి కుటుంబ సభ్యులు తమకు వారి బాధని వెళ్ళబుచ్చుకున్నారని, ఎవరో ఇది కావాలనే పన్నిన పన్నాగాం అయ్యి ఉంటుంది అన్నారని అన్నారు, పత్రిక ముఖంగా వారు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి చెప్తున్నామని దీనిపై పూర్తి విచారణ చేసి దోషులను త్వరగా పట్టుకుని చట్టప్రకారం శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, అలాగే కూటమి ప్రభుత్వం వారికీ తగిన న్యాయం చేస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు, అంతకు ముందు సంఘటనా స్థలానికి జనసేన నాయకులు చేరుకొని సావిత్రి, పూలమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కొంత నగదును ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం లోని ఏడు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం!..అండగా ఉంటామని భరోసా!..

**మాజీ శాసన సభ్యులు నాగపల్లి ధనలక్ష్మి!..**



**వి.ఆర్.పురం,జూన్4(ప్రజాజ్యోతిప్రతినిధి)** ఆర్థిక భరోసాతో పాటు అండగా ఉంటామని, మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, భరోసాఇచ్చారు.గురువారం వరరామ చంద్రాపురం,మండలం రేఖపల్లి,పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మోడెం అప్పన్న బాబు,భార్యకు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న.విషయం తెలుసుకున్న రంపచోడవరం మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,కార్యకర్త మోడెం సునీత,ను పరామర్శించారు.మనో ధైర్యం చెప్పి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకుటుంబానికి ఎప్పుడు అండగాఉంటుందని భరోసా ఇచ్చారు కొంత ఆర్థిక సాయం చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ బంధం రాజు,మండల జనరల్ సెక్రెటరీ మోడెం నరేష్,నాయకులు మోడెం రాజేష్,గ్రామ అధ్యక్షులు కట్టి బోయిన వినోద్ కుమార్, కూనవరం మండలం మహిళా అధ్యక్షురాలు కొమ్మని సునీత,కొమ్మని వీర్రాజు,చింతూరు మండలం జడ్పిటిసి చిచ్చడి మురళి,మరియు మండల నాయకులు కార్యకర్తలు గొల్లగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాడ గ్రామసభలో 9 దరఖాస్తుల స్వీకరణ

**సమస్యల పరిష్కారానికే 'నెల-గ్రామం-నాలుగు పర్యటనలు**

**మెప్మా పీడీ కనకరాజుగొల్లప్రోలు మండలం దుర్గాడలో ఘనంగా గ్రామసభ**




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు మండలం దుర్గాడ సచివాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, మెప్మా పీడీ కనకరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజల నుంచి 9 దరఖాస్తులను స్వీకరించారు. సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ.. రాబోయే మరో మూడు గురువారాల పాటు ఈ సమావేశాలు నిరంతరాయంగా జరుగుతాయని తెలిపారు. గ్రామంలోని వ్యక్తిగత సమస్యలు, ఉమ్మడి గ్రామ సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. అర్హమైన ప్రతి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామసభలు, సమస్యల పరిష్కారం గురించి ప్రజలకు ముందు రోజే తెలిసేలా విస్తృతస్థాయిలో ప్రచారం (దండోరా లేదా మైక్ అనౌన్స్‌మెంట్) నిర్వహించాలని సచివాలయ ప్రధాన అధికారి (డిజిటల్ సెక్రటరీ ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ఎంపీడీవో సెలట్ రాజు, తహసీల్దార్ రామకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) రామకృష్ణ మరియు ఇతర మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాలుచేయద్దు.

**జె ఆర్ సి. సౌజన్యంతో.జి. జగన్నాథం.**

**ప్రజజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం ఈ దినం నియోజక వర్గం




పరిధిలో పాతపట్నం మండలంలో రంకిని పంచాయితీలో గల భగంతర గ్రామంలో గల ఉపాధి హామీ వేతన దారులతో పాతపట్నం బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డర్న్ వారి సౌజన్యంతో జీ జగన్నాథం అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది.అక్షర తృతీయ త్రయి మాసం ప్రక్రియలో భాగంగా బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు గూర్చి, బాల్య వివాహల నిషేధ చట్టం 2006 ప్రాప్తికి, వివాహ వయస్సు తప్పని సరి బాలికకు 18 సంవత్సరాలు నిండి ఉండాలి. అదేవిధంగా అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ఈ ఇద్దరిలో ఏ ఒక్కరికి వయసు తక్కువ అయినా వివాహనికి అనర్హులు గా ప్రభుత్వం పరిగనిస్తోంది. అందుకోసం ప్రతి బిడ్డ యొక్క తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు గాని బాల్యవివాహల చట్టం కోసం తెలుసుకోవలసిన అవరం ఉంది. పైన తెలిపిన బాల్యా వివాహల నిషేధ చటాన్ని ఎవ్వరైనా అతిక్రమించిన వివాహం చేస్తే అటువంటి వారిపైన పోక్సో యాక్ట్ 2012 చట్టం ప్రాప్తికి కేసు ఫైర్ నమోదు చెసే హక్కు ప్రభుత్వ అధికారులకు ఉంది. ఈ విషయం కూడా పేరెంట్స్ గమనించాలని పాతపట్నం నియోజక వర్గం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డర్న్ నియోజకవర్గం కోర్డినేటిర్ జీ. జగన్ తెలియ జేశారు ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ కే . రాం మూర్తి , ఉపాధి వేతనాదరులు , మేట్లు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో అక్రమంగా తరలిస్తున్న 100 కేజీల గోమాంసం సీజ్: ముగ్గురిపై కేసు నమోదు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**దగొల్లప్రోలు జాతీయ రహదారి (ఎన్ హెచ్ 216) టోల్ ప్లాజా సమీపంలో గురువారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న సుమారు 100 కేజీల గోమాంసాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గొల్లప్రోలు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నౌడ్ రామకృష్ణ వెల్లడించారు.

పోలీసుల కథనం ప్రకారం.. గురువారం ఉదయం సుమారు 9:00 గంటల సమయంలో అందిన సమాచారం మేరకు గొల్లప్రోలు ఎస్ ఐ తన సిబ్బందితో కలసి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన ఒక (టాటా ఏసి) వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న గోమాంసం లభ్యమైంది.

**కొండ ప్రాంతంలో గోవుల వధ**

వాహనాన్ని నడుపుతున్న గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ యజమాని చెప్పుల సుధీర్ (22)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. చెందుర్తి గ్రామానికి చెందిన కట్టమూరు ప్రసన్న కుమార్ అనే వ్యక్తి కొంతమంది కూలీలను పెట్టి, కొత్త వజ్రకూటం గ్రామం సమీపంలోని కొండ ప్రాంతంలో గోవులను వధించినట్లు డ్రైవర్ అంగీకరించాడు. అక్కడ సేకరించిన సుమారు 100 కేజీల మాంసాన్ని పిఠాపురం మార్కెట్‌లో ఉన్న అక్బర్ అనే వ్యక్తికి అందజేయడానికి ప్రసన్న కుమార్ తనను పంపినట్లు డ్రైవర్ సుధీర్ పోలీసుల ఎదుట విచారణలో వెల్లడించాడు. ఈ మాంసాన్ని అక్బర్ కాకినాడలోని వివిధ హోటళ్లకు విక్రయిస్తాడని తెలిపాడు.

**కేసు నమోదు.మాంసం పూడ్చివేత.**

దీంతో పోలీసులు టాటా ఏసి వాహనంతో పాటు మాంసాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. వాహన డ్రైవర్ చెప్పుల సుధీర్, మాంసం పంపిన కట్టమూరు ప్రసన్న కుమార్, కొనుగోలుదారుడు అక్బల్‌ల పై గొల్లప్రోలు ఎస్సై నోటు రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం స్వాధీనం చేసుకున్న గోమాంసాన్ని గొల్లప్రోలు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వి ర్ వో) సమక్షంలో నిబంధనల ప్రకారం గోతిలో పూడ్చిపెట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## పెద్దమట్టపల్లి - నర్సింగపేట రోడ్డు సాధనకు అఖిలపక్ష సమావేశం!..

**నరకప్రాయంగా మారిన రహదారి!..**

**16 గిరిజన గ్రామాలకు తప్పని తిప్పలు!..**

**4 రోజుల్లో ములకనపల్లి,కుందులూరులో అఖిలపక్ష భేటీ!..**

వి.ఆర్.పురం,జూన్4(ప్రజాజ్యోతి ప్రతినిధి) మండలంలోని పెద్దమట్టపల్లి,గ్రామంనుండి నర్సింగపేట,గ్రామంవరకు ఉన్న రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, యుద్ధప్రాతిపదికన రోడ్డునిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సమావేశంఏర్పాటుచేయడం జరిగిందని,సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,వెల్లడించారు. ములకనపల్లి, పంచాయతీగల ములకనపల్లి,గ్రామంలోగురువారం,ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయేనాలుగు రోజులలో ములకనపల్లి, కుందులూరు, పంచాయతీలపరిధిలోని గ్రామ పెద్దలు,వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులతో కలిసిఈప్రత్యేక సమావేశాన్నినిర్వహిం చనున్నామన్నారు. ప్రస్తుతం ఈరహదారి నరకానికి నకలుగా మారిందని స్థానికులు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. గతప్రభుత్వ నిర్వా కం, నిర్లక్ష్యం కారణంగా గడిచిన ఏడేళ్లుగా ఈప్రాంత ఆదివాసీలు పడుతున్న నరకయాతన వర్ణనాతీతంగా మారిం దని, ఆరోపణలు చేశారు. గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణించలేక గర్భిణులు, రోగులు,పాఠశాల విద్యార్థులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రాకపోకలుసాగిస్తున్నారని.ఈ



దారుణమైన రోడ్డుపరిస్థితువల్ల దాదాపు16గిరిజన గ్రామాలకు శాపంగా మారిందనివిమర్శలు చేశారు.నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని విమర్శించారు. గిరిజనుల విముక్తికై పోరాటం ఈరోడ్డు కష్టాల నుండి గిరిజనగ్రామాలకు శాశ్వత విముక్తి ప్రసాదించడమే లక్ష్యంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈసమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించి,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పెద్దఎత్తున ఉద్యమించాలని నిర్ణయించారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పెద్దమట్టపల్లి – నర్సింగపేట రహదారి నిర్మాణాన్ని తక్షణమే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# గొల్లప్రోలులో చలివేంద్రం ప్రారంభం





**గుండ్ర సుబ్బారావు సేవా తత్పరత అభినందనీయం**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు:ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు గొల్లప్రోలు ఇబీసీ (ఇబీసీ) కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతో అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, అపర భగీరథుడు, నిత్య సేవాధృక్పథం కలిగిన ప్రజా నాయకులు గుండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు, కాలనీ పెద్దలు మాట్లాడుతూ.. మంచితనానికి మారుపేరుగా, నిరుపేదల ఆశాజ్యోతిగా, నిత్య సేవాభావానికి నిలువెత్తు చిరునామాగా నిలిచే గుండ్ర సుబ్బారావు . ఈ భానుడి భగభగలను సైతం లెక్కచేయకుండా, ప్రజల సంక్షేమమే పరమావధిగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం వారి హృదయ వైశాల్యానికి నిదర్శనమన్నారు. "మాటల్లో కాదు... చేతల్లో చూపే అసలైన ప్రజా నాయకుడు" అని నిరూపిస్తూ ఆయన చేసిన ఈ నిరుపమాన సేవ సమాజంలో ఎంతో మందికి దిక్సూచిగా, ఆదర్శంగా నిలుస్తుందని ఆకాశానికెత్తారు. తలచుకుంటేనే అల్లాడిపోయే ఈ వేసవి కాలంలో, ప్రజల దాహార్తిని తీర్చడం కంటే మిన్నయైన పుణ్యకార్యం మరొకటి లేదని, అలాంటి పవిత్ర కార్యాన్ని సుబ్బారావు తమ భుజస్కంధాలపై వేసుకుని విజయవంతం చేయడం వారి సేవా నిరతికి మచ్చుతునక అని కొనియాడారు. ఈ అద్భుత కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు , కార్యకర్తలు,కాలనీ వాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొని, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే తపించే సుబ్బారావు కి హృదయపూర్వక ఘన కృతజ్ఞతలు మరియు సువర్ణ అభినందనలు తెలియజేశారు. ఆయన సేవా ప్రస్థానం ఇలాగే నిరంతరాయంగా కొనసాగాలని ప్రజల ఆకాంక్షించారు.

## క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ చేసిన జనసేన నాయకులు.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మోడల్ స్కూల్ సమీపంలోని స్టేడియంలో బుధవారం క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోరిన భవాని మేడం సౌజన్యంతో జనసేన సీనియర్ నాయకులు నక్క క్రాంతికుమార్, రేగేటి షణ్ముఖరావు మరియు ఇతర జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు టీ-షర్ట్స్ అందజేసి వారిని ప్రోత్సహించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాలు అందించేందుకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. క్రీడలను అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని, క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి




చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, క్రీడాకారులు, యువకులు మరియు

# పిఠాపురం ఇంచార్జ్ వంగా గీత అధ్వర్యంలో




పిఠాపురం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' పోస్టర్ ఆవిష్కరణలి

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు, కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఆదేశాల ప్రకారం పిఠాపురంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు . జూన్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను గురువారం పిఠాపురం నియోజకవర్గ వైసిపి కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి వంగా గీతా విశ్వనాథ్**

ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ 9 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత వాగ్దానాలను ప్రతి ఒక్క పౌరుడికి తెలిసేలా వైసిపి శ్రేణులు, నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

**భారీగా తరలివచ్చిన శ్రేణులు**

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, గొల్లప్రోలు వైసిపి నాయకులు, మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి.

# విద్యుత్ కోతలతో కూనవరం ప్రజలు ఉక్కిరిబిక్కిరి

## నిరంతరాయ విద్యుత్ సరఫరా కల్పించాలి: సీపీఎం డిమాండ్

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై మండిపడ్డ బాబు బొర్రయ్య

## సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు హెచ్చరిక

**కూనవరం, జూన్ 04 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలంలో గత పది రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ అంతరాయాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య ఆరోపించారు. చిన్నపాటి గాలి, దుమ్ము వచ్చినా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారని తెలిపారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో విద్యుత్ కోతల వల్ల చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కూడా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు నిద్రలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను సకాలంలో గుర్తించి మరమ్మతులు చేపట్టడంలో విద్యుత్ శాఖ అధికారులు విఫలమవుతున్నారని బాబు బొర్రయ్య విమర్శించారు.విద్యుత్ అంతరాయం సంభవించినప్పుడు సమస్య పరిష్కారానికి గంటల తరబడి సమయం తీసుకుంటున్నారని, దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.మండల ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర మౌలిక సదుపాయాలను తక్షణమే బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేనిపక్షంలో మండల ప్రజలను సమీకరించి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మడకం నాగమణి, ఎంపీటీసీ అమ్మాజీ, ఆవుల మురళి, తాళ్లూరి శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు, తెల్లం తమ్మయ్య, పొడియం రామారావు తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తలకు అండగా ఉంటా.. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని




కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బ్రిజేంద్ర

**చాగలమర్రి , జూన్ 4 (ప్రజాజ్యోతి న్యూస్) ;** కార్యకర్తలకు వెన్నంటి అండగా ఉంటానని ఆళ్లగడ్డ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం నేలంపాడు గ్రామంలోని ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. రైతే రాజని, వైయస్ జగన్ అన్న హయాంలో రైతు సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అందరూ కూడా రాజన్న రాజ్యం కోసం ఎదురుచూస్తున్నారని రానున్న రోజుల్లో జగనన్న నాయకత్వమును కోరుతున్నారన్నారు. ఈయన వెంట వైసిపి నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు ఉన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి... ఏవో

**రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రంగ నేతాజీ...**

చాగలమర్రి , జూన్ 4 (ప్రజాజ్యోతి న్యూస్) ; రైతులు పురుగుమందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ మండల అధికారి రంగనాయతాజీ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం నందు ధర్తీ మాత బచావో భూమాత పరిరక్షణ ఉద్యమ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ భూములు పరిరక్షించడానికి, నేల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి భారత ప్రభుత్వం చేపట్టిన జాతీయస్థాయ కార్యక్రమం అన్నారు. రసాయనక ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నేల ఆరోగ్యం కాపాడడం ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి పంట దిగుబడిని పెంచడం రైతులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం, జీవ వైవిధ్యం పై రైతుల్లో విస్తృతమైన చైతన్యం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ధాన్యం అందించడం ప్రధాన లక్ష్మమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల, స్థానిక రైతులు గుత్తి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



## వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం



**దువ్వూరు,జూన్ 04 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలోని మూడు రోడ్ల వద్ద వైస్సార్ విగ్రహం దగ్గర గురువారం వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమం దువ్వూరు వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి హాజరై చంద్రబాబు ఇచ్చిన మోసం వాగ్దానం గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి వంటి అనేక అంశాల్లో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి , వవైస్సార్సీపీ నాయకులు తుమ్మల వెంకట కొండారెడ్డి, కోగటం వీరారెడ్డి , కానాల ఓబుల కొండారెడ్డి,పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం......

నిరసన తెలిపిన వైసీపీ నాయకులు .......



**చాగలమర్రి , జూన్ 4(ప్రజాజ్యోతి న్యూస్) ;** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని వెన్నుపోటుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వైసిపి నాయకులు , కార్యకర్తలు నిరసన తెలిపారు. గాంధీ సెంటర్ మీదుగా గురువారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి వంటి అనేక అంశాల్లో ఇక మీ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు షేక్ బాబూలాల్, పత్తి నారాయణ, కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిలుస్తోంది రా..

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్



**చాగలమర్రి , జూన్ 4 (ప్రజా జ్యోతి న్యూస్) ;** మాత శిశు సంరక్షణతో పాటు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారులకు మొదటి బడిగా అంగన్వాడి కేంద్రం ఉన్నదని అంగన్వాడి పిలుస్తుంది రా అనే కార్యక్రమం ద్వారా కేంద్రంలో నమోదు కావాలని అంగన్వాడి టీచర్ హసీనా గురువారం స్థానిక ఎస్సీ కాలనీలో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ మాట్లాడుతూ ఏడు నెలల నుండి మూడు సంవత్సరముల పిల్లలకు గుడ్లు, పాలు, బాలామృతం అందిస్తారన్నారు. మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరముల వరకు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ర్యాలీలో చిన్నారులతో తల్లులు గర్భవతులు బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# దోసలుడికి గ్రామంలో జలధార-జలహారతి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో దేవదాస్







**గుంతకల్లు జూన్ 4 (ప్రజా జ్యోతి):** స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర జలధార -- జల హారతి కార్యక్రమం భాగంగా పాత కొత్తచెరువు, వై టీ చెరువు, నాగసముద్రం, పులిగుట్ట పల్లి, నెలగొండ ఇతర గ్రామాలలో నీటి సంరక్షణకు సుస్థిర ఆంధ్రకు మార్గం అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని. భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి భద్రత ను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా "జలధార-జలహారతి". 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో 25 పంచాయతీల్లో 78 లక్షలు గాను 74 లక్షలు పనులు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో దేవదాస్ తెలిపారు. గురువారం గుంతకల్లు మండలంలోని దోసలుడికి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జలధార జలహారతిలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. భూగర్భ జలాలను పెంపొం దించడం, నీటి భద్రతను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "జలధార-జలహారతి". 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధా నం చేసి మండల వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుం దనీ అన్నారు. ప్రభుత్వం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా నీటి నిల్వలు పెరిగి... వ్యవసాయా నికి, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. రైతులు ఇబ్బంది పడకూడ దన్న ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నా రు.. 100 రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో చెరువులో పూడికతీత, నీటి కుంటలను కాపాడు కుంటూ నీటి వనరులను పెంచుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. చెరువుల్లో కుంటల్లో తీసిన పూడికను రైతులు పొలాల్లో వేసుకోవడానికి రైతులు ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుంటే కూడికను పొలాలకు ఉచితం గా ఇస్తామని ఎంపీడీవో దేవదాస్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం థీమ్: "వాతావరణ మార్పులపై చర్య. ఉపోద్ఘాతం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడే అత్యంత ముఖ్యమైన పర్యావరణ కార్యక్రమం. ప్రకృతిని సంరక్షించడం, పర్యావరణ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం మరియు స్థిరమైన అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. భూమి మనకు జీవనాధారమైన గాలి, నీరు, ఆహారం మరియు సహజ వనరులను అందిస్తుంది. అందువల్ల పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రపంచ పర్యావరణ దినోత్సవం చరిత్ర 1972లో స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో జరిగిన "మానవ పర్యావరణ సదస్సు"లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. 1973లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. 2026 సంవత్సరానికి వాతావరణ మార్పులపై చర్య అనే థీమ్‌ను ప్రకటించారు. వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న సమస్యలను తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ఈ థీమ్ అందిస్తోంది. పర్యావరణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత ప్రకృతి లేకుండా మానవ మనుగడ అసాధ్యం. అయితే నేడు కాలుష్యం, అడవుల నరికివేత, ప్లాస్టిక్ వ్యర్థాలు, గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల వంటి కారణాల వల్ల పర్యావరణం తీవ్ర ప్రమాదంలో ఉంది. ఈ దినోత్సవం ద్వారా: పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుంది. సహజ వనరుల సంరక్షణకు ప్రోత్సాహం లభిస్తుంది. చెట్ల పెంపకం మరియు జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రాధాన్యం పెరుగుతుంది. కాలుష్య నియంత్రణపై ప్రజల్లో బాధ్యత పెరుగుతుంది. భవిష్యత్ తరాలకు సురక్షితమైన భూమిని అందించాలనే సంకల్పం బలపడుతుంది.

**ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు**

**1. వాతావరణ మార్పులు**

భూమి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వరదలు, కరువులు, తుఫానులు, వేడి గాలుల తీవ్రత పెరుగుతోంది.

**2. ప్లాస్టిక్ కాలుష్యం**

ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నదులు, సముద్రాలను కలుషితం చేస్తూ జీవజాలానికి హాని కలిగిస్తున్నాయి.

**3. అడవుల నరికివేత**

అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటోంది.

**4. నీటి కొరత**

భూగర్భ జలాల అధిక వినియోగం మరియు నీటి కాలుష్యం కారణంగా తాగునీటి సమస్య పెరుగుతోంది.

**5. జీవ వైవిధ్య నష్టం**

అనేక జంతు, పక్షి మరియు వృక్ష జాతులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మనం చేయాల్సినవి చెట్లు నాటాలి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నివారించాలి. నీటిని పొదుపు చేయాలి అవసరానికి మించి నీటిని వృథా చేయకుండా జాగ్రత్త పడాలి. విద్యుత్‌ను ఆదా చేయాలి అనవసరంగా లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించకూడదు. వ్యర్థాల పునర్వినియోగం రీసైక్లింగ్ మరియు పునర్వినియోగ పద్ధతులను ప్రోత్సహించాలి. పర్యావరణ అవగాహన కల్పించాలి ఇతరులకు కూడా పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయాలి. విద్యార్థులు మరియు యువత పాత్ర పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించగలరు. పాఠశాలలు,


వ్యాసకర్త : అప్పల రాజు బల్లెడ
వృక్ష శాస్త్ర ఉపాధ్యాయులు




**కళాశాలల్లో:**

మొక్కలు నాటే కార్యక్రమాలు, పరిశుభ్రత కార్యక్రమాలు అవగాహన ర్యాలీలు, పర్యావరణ క్లబ్ కార్యకలాపాలు రీసైక్లింగ్ ప్రాజెక్టులు. నిర్వహించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చు. ప్రభుత్వాలు మరియు సమాజం బాధ్యత పర్యావరణ పరిరక్షణ కేవలం వ్యక్తుల బాధ్యత మాత్రమే కాదు. ప్రభుత్వాలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సమాజం మొత్తం కలిసి పనిచేయాలి. పునరుత్పాదక శక్తి వినియోగం, కాలుష్య నియంత్రణ, అటవీ సంరక్షణ వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. 2026 థీమ్ ఈ సంవత్సరం థీమ్ ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. వాతావరణ మార్పులు భవిష్యత్తు సమస్య కాదు; అవి ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న సవాళ్లు. అందువల్ల ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థ, ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలి. ముగింపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక రోజు నిర్వహించే కార్యక్రమం కాదు; అది ప్రకృతిని కాపాడేందుకు చేపట్టే ఒక ప్రపంచ ఉద్యమం. భూమిని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించడమే. ఈ జూన్ 5న మనమందరం పర్యావరణ పరిరక్షణకు అంకితమై, పచ్చని మరియు పరిశుభ్రమైన ప్రపంచ నిర్మాణానికి కృషి చేద్దాం. ప్రకృతిని కాపాడుదాం -- భవిష్యత్తును నిలబెట్టుదాం నినాదాలు వాతావరణ మార్పులను అరికట్టడం మన చేతుల్లోనే ఉంది ఒక్క మొక్క -- లక్ష ప్రాణాలకు ఆధారం పర్యావరణ పరిరక్షణే మానవ మనుగడకు భరోసా పచ్చదనం పెంచుదాం -- కాలుష్యాన్ని తగ్గిద్దాం భూమి మనది... బాధ్యత కూడా మనదే.

# అయ్యో పాపం పసివాడు...!

**పసివాడి ప్రాణం కాపాడుకునేందుకు తల్లిదండ్రులు అప్పుల పాలు**

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 4** బ్రహ్మంగారి మఠం మండలంలో ని ప్రభు నగర్ లో నివాసం ఉంటున్న దాసరి చిన్న ఓబయ్య వీరి భార్య సుధా కు ముగ్గురు కూతుర్లు,చివరి సంతానం2024వ సంవత్సరం లో కుమారుడు జన్మించాడు. చిన్న ఓబయ్య కుటుంబ పోషణ కోసం డ్రైవర్ పనికి వెళుతూ కుటుంబాన్ని పోషించేవాడు. చివరి సంతానం అయిన కుమారుడు 2025 జనవరి 6వ తేదీన గుక్క పెట్టి ఏడవడం మొదలుపెట్టాడు. ఏదో చిన్న ఆరోగ్య సమస్యలు అంటూ అందుబాటులో ఉన్నటువంటి వైద్యుల వద్ద చికిత్స చేయించుకుంటూ ఉండేవారు. ఏడుపు మాన కపోగా రాత్రులు నిద్రపోకుండా గుక్క పెట్టి ఏడవడం తో కడప రిమ్స్ హాస్పిటల్ కు వెళ్లారు. అక్కడ వైద్యులు బ్రెయిన్ లో నీరు చేరింది అంటూ చెప్పడంతో వైద్యం కోసం చెన్నైలోని విహెచ్ఎస్ హాస్పిటల్ నందు వైద్యం కోసం చేర్పించారు. అయితే ఒక్క ఆపరేషన్కు ఆరు లక్షల రూపాయలు ఖర్చు అయింది. పిల్లవాడి ప్రాణం కాపాడుకునేందుకు కొరముట్లు అమ్మారు. అంతో ఇంతో ఆస్తిని అమ్ముకున్నారు. అయినప్పటికీ అక్కడ వైద్యం వికటించడంతో చెన్నైలోని చిల్డ్రన్స్ హాస్పిటల్ లో మరలా బ్రెయిన్ ఆపరేషన్కు చేర్పించారు. అక్కడ 3 లక్షల రూపాయలు ఖర్చు అయింది. అయినప్పటికీ బాలుడి ఆరోగ్యం మెరుగు పడలేదు రెండు సంవత్సరాల పిల్లోడు నేటికీ హాస్పిటల్లోనే ఐసీయూ లో ఉన్నారు. కుటుంబ పోషణకు పనికి వెళ్లలేక పిల్లవాడిని వదిలే యలేక ఆ కుటుంబం అతలాకుతనమవుతుంది. ఒక పేదవాడికి చిన్నపాటి జబ్బు చేస్తే హాస్పిటల్లో చిన్న పెద్ద తేడా లేకుండా లక్షలాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న జీవితం గడిపే ఈ కుటుంబానికి ఆర్థికంగా భారం పెరిగింది. పిల్లవాడి ప్రాణం కాపాడు కోవడం కోసం అప్పులు చేశారు. అప్పుల వద్ద వడ్డీలు పెరుగు తున్నాయి. పిల్లవాడు ఆరోగ్యం మెరుగు పడలేదు. కుటుంబ పోషణ బరువైంది.. ఆ కుటుంబానికి ఏమి చేయాలో అర్థం కాలేదు.. మళ్లీ వైద్యం కోసం ఆ పిల్లవాడు కడప రిమ్స్ లో చికిత్స పొందుతూనే ఉన్నారు. కూలి పనులకు వెళితే గాని పూట గడ వని మా జీవి తాలలో ఆరోగ్య సమ స్యలతో అప్పుల పాల య్యాము.. దినసరి కూలీతో కుటుంబాన్ని పోషించాలా.. వైద్యం కోసం చేసిన లక్షల రూ పాయల అప్పు తీర్చాలా ఏమి చేయాలో దిక్కు తోచడం లేదు. ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలం టూ మా బాలు డికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపా డాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలం




**బుట్టాయగూడెం జూన్04(ప్రజాజ్యోతి):** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు అయినా ఎన్నికలప్పుడు ప్రజలకుఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యిందని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు విమర్శించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మండల కేంద్రంలో గురువారం "వెన్నుపోటుకు రెండేళ్లు"అనే కార్యక్రమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,పోలవరం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ తెల్లం బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని మోసం చేసిందన్నారు.ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది అన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రతులను తగలబెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తెల్లం రమణ, జడ్పిటిసి మొడియం రామతులసి, వైస్ ఎంపిపి గుగ్గులోతు మోహన్ రావు, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాజీ, జిల్లా సెక్రటరీ ఆరేటి సత్యనారాయణ,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్, బుట్టాయిగూడెం సొసైటి మాజీ అధ్యక్షులు కలగర నాని, ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాగువాడ స్వర్ణ గ్రామంలో సందర్శించిన ప్రత్యేక అధికారి బి.కృష్ణారావు



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం ఈరోజు కాగువాడ స్వర్ణ గ్రామం విజిట్ చేయడమైనది. తదుపరి కొంతమంది ప్రజలు ద్వారా కాగువాడ స్వర్ణ గ్రామం నందు సిబ్బంది యొక్క పనీతీరుపై ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవటం జరిగింది. అదేవిధంగా నందు స్వర్ణ గ్రామం ద్వారా అందుచున్న వివిధ రకముల సర్వీసు నకు సంబంధిశీచి కొంతమంది ప్రజలకు అడిగి రిజిస్టర్ నందు నమోదు చేసితిని అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ ఎస్ జి ఎస్ డబ్ల్యు సర్వేలు త్వరితముగా పూర్తి చేయవలెనని ఆదేసించడ మైనది.

## వేలేరుపాడు ఔషద దుకాణాలని తనిఖీ చేసిన జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ డ్రగ్ ఇన్స్పెక్టర్



**వేలేరుపాడు : 04 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** బుధవారం జిల్లా వైధ్యాదికారిణి వేలేరుపాడు లోని సంరక్షణ మందుల దుకాణానికి తాత్కాలికంగా తాళాలు వేసి జంగారెడ్డిగూడెం ఇంచార్జి డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావుకి సమాచారం ఇవ్వడం తో గురువారం రోజున డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆ మందుల దుకాణాన్ని తనిఖీ చేసి కాలం చెల్లిన మాత్రలు రెండు షీట్లు ఉన్నాయని వెల్లడించారు, అలాగే బిల్లులు సరిగా రాయడం లేదని, అమ్మిన మాత్రల వివరాలు రాయడం లేదన్నారు, ఎవరైతే ఫార్మసి సర్టిఫికెట్ కలిగి ఉన్నారో వారు మాత్రమే దుకాణం నడపాలన్నారు, ఖచ్చితంగా వారు మాత్రమే నిర్వహించాలని స్పష్టం చేశారు, ఐతే ఫార్మసీ సర్టిఫికెట్ కలిగిన వ్యక్తి మాత్రం దుకాణం నడపడం లేదన్న విషయం ఇక్కడ తేట తెల్లం అవుతుంది,ఎలా అంటే ఆ మందుల షాప్ ఎటువంటి విద్యార్హత లేనటువంటి ఇద్దరు యువకులను పెట్టి ఆర్ ఎమ్ పి శ్రీను అనే వ్యక్తి నడిపిస్తున్నాడు అని వేలేరుపాడు మండల ప్రజలందరికి తెలుసు కాని ఏమి చేయలేని పరిస్థితి అని కొందరు యువకులు కూడా మీడియా తో అదే సమయంలో చెప్పారు,ఈ విషయం పై ప్రస్తుతానికి ఈ నివేదికను జిల్లా వైద్యాదికారిణికి సమర్పిస్తానని తదుపరి చర్యలు ఈ నివేదికను బట్టి ఉన్నతాధికారులు తీసుకుంటారన్నారు, అలాగే వేలేరుపాడు లోని మరో రెండు ఔషద దుకాణాలను కూడా తనిఖీ చేసామని చెప్పారు,ప్రస్తుతానికి సంరక్షణ ఔషద దుకాణాన్ని మూసి వేయాలని ఆదేశాలు జిల్లా వైద్యాధికారిణి ఇచ్చినట్టు చెప్పారు.

## రేపల్లెలో ఓటరు సవరణ పనులపై కలెక్టర్ అసంతృప్తి

**పురోగతి పెంచాలని అధికారులకు ఆదేశాలు**



**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రేపల్లె ప్రాంతం జిల్లా సగటు కంటే వెనుకబడటం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అసంతృప్తి వ్యక్తం చేశారు. పురోగతిని వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా వంద శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు.రేపల్లె పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఓటరు సవరణ పనుల పురోగతిని పరిశీలించారు. జిల్లాలో సగటున 63 శాతం పని పూర్తికాగా, రేపల్లెలో 52.19 శాతం మాత్రమే పూర్తవడంపై కారణాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పనిచేస్తున్న బీఎల్ఓల్లో కొందరు మాత్రమే లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని, మిగిలిన వారు పనితీరు మెరుగుపర్చాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ రోజుకు కనీసం 15 మంది ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేసేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. ఇంటి యజమాని వివరాలతో ప్రారంభించి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. మంచి ఫలితాలు సాధిస్తున్న బీఎల్ఓల పని విధానాన్ని ఇతరులు అనుసరించాలని పేర్కొన్నారు.సమావేశంలో జనగణన, కుటుంబ సర్వే, ఓటరు సవరణ కార్యక్రమాల పురోగతిపైనా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గరికపాటి వీధిలోని వార్డు కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్, నేతివారి వీధిలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. ఓటర్ల వివరాల నమోదు, ధృవీకరణ అంశాలపై సిబ్బందితో మాట్లాడి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి. శ్రీదేవి, ఎంఆర్వో శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## ముగిసిన ఆలయ భూముల బహిరంగ కౌలు వేలము.




**చెన్నూరు, జూన్ 4 :** చెన్నూరు మండలము, చెన్నూరుకు సంబంధించిన సమూహ దేవస్థానములకు చెందిన భూములను జూన్ 4వ తేదీన గురువారం నాడు బహిరంగ కౌలు వేలము దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ సి.శివయ్య సమక్షంలో నిర్వహించగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానకు రూ. 95.700.00లు, శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానము చెన్నూరు రూ.1,51,000.00లు, శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము చెన్నూరు రూ. 47,600.00లు, శ్రీ పాపనాథేశ్వర స్వామి దేవస్థానము కనపర్తి రూ.79,800.00లు, శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానము కొండపేట రూ. 39,700.00లు, శ్రీ గంగమ్మ దేవస్థానము చెన్నూరురూ. 10,000.00లు, మొత్తం కలిసి రూ. 4,23,800.00లు వచ్చినట్లు తెలిపారు. సదరు మొత్తంను ఆ దేవస్థానములకు సంబంధించిన అకౌంట్లలో జమ చేసినట్లు ఈవో కే.శ్రీనివాసులు తెలిపారు. ఈ వేలం పాటలో ఐ.శివారెడ్డి, ప్రసాద్ రెడ్డి, జయ భారత్ రెడ్డి, శివరాంరెడ్డి, సుబ్బారెడ్డి, జి.శివారెడ్డి, పి.వీరారెడ్డి, కనపర్తి బివి సుబ్బారెడ్డి మరియు తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పర్యావరణం కోసం పెడల్ తొక్కండి ప్రజలకు ఎమ్మెల్యే పిలుపు



**బాపట్ల జూన్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 5న సాధ్యమైనంత వరకు సైకిళ్లను వినియోగిస్తూ పర్యావరణ హిత సందేశాన్ని సమాజానికి అందించాలని కోరారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, కాలుష్యం, ఇంధన వినియోగం ప్రధాన సవాళ్లుగా మారాయని, వీటిని ఎదుర్కోవడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సైకిల్ వినియోగం వల్ల కాలుష్యం తగ్గడమే కాకుండా ఇంధన పొదుపు, ఆరోగ్య పరిరక్షణ కూడా సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమానికి స్ఫూర్తిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సైకిల్ ప్రయాణం చేయనున్నారని గుర్తుచేశారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన నా దేశం, నా బాధ్యత పిలుపు స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.చిన్న చిన్న మార్పులే పెద్ద ఫలితాలకు దారి తీస్తాయని పేర్కొంటూ, బాపట్ల నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వినూత్న కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఓటును రక్షించుకోవాలి

**ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**హొళగుందలో వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం**

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' పోస్టర్ ఆవిష్కరణ, నిరసన**





**హొళగుంద, జూన్ 4, ప్రజా జ్యోతి న్యూస్ -** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బుసినే విరుపాక్షి మరియు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు శ్రీ పత్తికొండ రామ చంద్ర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కర్నూలు జిల్లా హొళగుంద మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్' నందు మండల స్థాయి వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు హొళగుంద బస్టాండ్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, పరిశీలకులు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లు నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఈ సందర్భంగా "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అనే పోస్టర్‌ను ఆవిష్కరించి, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పంపిణీ చేసిన హామీ పత్రాలపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి తమ నిరసనను వ్యక్తం చేశారు.శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ బుసినే విరుపాక్షి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నా ప్రతి ఒక్క ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బి ఎల్ ఎ లదే అత్యంత కీలక పాత్ర." అని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ ఈ నెల జూన్ 14 నుండి జూలై 14 వరకు నిర్వహించనున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇంటింటి ఓటర్ల సర్వే పట్ల పార్టీ నాయకులు, బి ఎల్ ఎ లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సర్వే సమయంలో మన పార్టీకి సానుభూతిపరులైన ఓటర్ల పేర్లను అధికార పార్టీ వారు తొలగించకుండా చూసుకోవాలని, గ్రామంలోని కొత్త ఓటర్లను ఓటు లిస్టులో ఎక్కించే బాధ్యతను నాయకులు, బి ఎల్ ఎ లు తీసుకోవాలని కోరారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే బి ఎల్ ఓ ల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అధికార ప్రాబల్యంతో కూటమి నాయకులు ఎక్కడైనా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల, ఓటర్ల కార్డులను తొలగిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, బూత్ లెవెల్ ఏజెంట్స్ , రాష్ట్ర, జిల్లా, తాలూకా, మండల కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు, వైస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యలను పరిష్కరించాలి

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసిన ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి**

**హోళగుంద/ఆలూరు,జూన్ 4, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు నియోజకవర్గంలో సాగునీటి సమస్యలు పరిష్కరించి ఆలూరు రైతాంగ అభివృద్ధితో పాటు,ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర జలవనూరులో శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కోరారు.రాజధాని అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ పరిధిలోని పలు కీలక అంశాలపై మంత్రితో ఆమె సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని సాగునీటి అవసరాలు, పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర ముఖ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆమె మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి:**

ఆలూరు నియోజకవర్గ సాగునీటి అవసరాలు, ప్రజా సమస్యలపై వైకుంఠం జ్యోతి గారు చూపిన చొరవను మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారు అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధికి, రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతు ఉంటుందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ భేటీతో ఆలూరు నియోజకవర్గ సాగునీటి సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానిక రైతులు, ప్రజలు ఆశాభావం చేస్తున్నారు.



## క్రౌన్ ఆఫ్ రాయలసీమ' పోటీల్లో కడప చిన్నారుల ఘనవిజయం

**బెస్ట్ స్మైల్'అవార్డ్ గా సిరి చందన, 'ఐకానిక్ స్టార్' విన్నర్ గా వేద ప్రణవి**

**ప్రజా జ్యోతి న్యూస్** కడప పట్టణంలోని మారుతి నగర్ కాలనీకి చెందిన ఇద్దరు చిన్నారులు ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'క్రౌన్ ఆఫ్ రాయలసీమ-2026' అందాల పోటీల్లో తమ అద్భుత ప్రతిభతో మెరిశారు. మారుతి కాలనీకి చెందిన సురేష్ కుమార్, అమృత వాణి దంపతుల కుమార్తెలు సిరి చందన, వేద ప్రణవి ఈ పోటీల్లో ఘన విజయం సాధించి కడప నగర కీర్తిని చాటారు.రాయలసీమ నలుమూలల నుండి వందలాది మంది మోడల్స్, యువతీ యువకులు, మరియు చిన్నారులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీల్లో ఈ ఇద్దరు సిస్టర్స్ జడ్జీలను విశేషంగా ఆకట్టుకున్నారు.సిరి చందన (బెస్ట్ స్మైల్ అవార్డు): ప్రిన్సెస్ కేటగిరీ విభాగంలో పోటీపడిన సిరి చందన, తన అద్భుతమైన నవ్వుతో, ఆత్మవిశ్వాసంతో స్టేజ్ పైన మెప్పించి 'బెస్ట్ స్మైల్' అవార్డును కైవసం చేసుకుంది. వేద ప్రణవి (ఐకానిక్ స్టార్ విన్నర్): తన కేటగిరీలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన రెండవ కుమార్తె వేద ప్రణవి, నిర్వాహకుల ప్రశంసలు అందుకుంటూ 'ఐకానిక్ స్టార్ విన్నర్'గా నిలిచి తన సత్తా చాటింది.గ్రాండ్ ఫినాలే వేదికపై నిర్వాహకులు ఈ ఇద్దరు బాల విన్నర్లకు ప్రత్యేకమైన క్రౌన్ జ్ఞాపిక, మోడల్,సర్టిఫికెట్లతో పాటు పలు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు.

**కూతుళ్ల విజయం వెనుక ఆదర్శ మాతృమూర్తి**

పిల్లలు కేవలం ఇల్లు, చదువులకే పరిమితం కాకూడదని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే ఏదైనా సాధించగలరని నిరూపించడానికి వారి తల్లి అమృతవాణి ధైర్యంగా ముందడుగు వేశారు. తమ పిల్లల ప్రతిభను గుర్తిస్తూ వారిని సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టాలనే లక్ష్యంతో ఆమె శ్రమించారు. ఇంటి పనులను చక్కబెట్టుకుంటూనే, తన కుమార్తెలను ఈ పోటీలకు సిద్ధం చేసి, వారి అపారమైన విజయంలో ఆమె కూడా భాగస్వామ్యమయ్యారు.చిన్న వయసులోనే రాయలసీమ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన సిరి చందన, వేద ప్రణవిలను మారుతి నగర్ కాలనీ వాసులతో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉమ్మిడి వెంకట్రావు

**కాకినాడ జిల్లా జూన్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రతిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మాగాంధీ గ్రామాల్లో పనుల పరిశీలన కొరకు ప్రతిపాడు నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బృందంతో కలిసి మండలంలో ధర్మవరం, ఒమ్మంగి, ఉత్తరకంచి,లంపకలోవ గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించి 2006 లో ఉపాధి హామీ పథకంలో పొందుపరిచినటువంటి ఉపాధి హామీ హక్కులు విధులు పని దినాల గురించి ఉపాధి హామీ శ్రామికులు కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులు పనికి తగ్గ కూలి రావడం లేదని ఈ సందర్భంగా కమిటీ కు వివరించటం జరిగినది.అదే విధంగా ఒమ్మంగి గ్రామంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనుల కొరకు పని ముట్లు గానీ పని దినాలు కానీ సరిగ్గా లేవు అని వివరించటం జరిగినది. ఉత్తర కంచి గ్రామంలో ఉపాధి హామీ పథకం కార్డులు లేక ఉపాధి శ్రామికులు ఇబ్బందులు పడుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ వారికి తెలియజేస్తున్నారు.అదే విధంగా ఉపాధి హామీ పనుల దగ్గర వయో వృద్ధులకు టెంటలు గానీ అలాగే పని శ్రామికులకు గునపం,పార,కత్తులు లాంటి పనిముట్లు సమకూర్చడం లేదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.అదే విధంగా బుధవారం లంపకలోవ గ్రామంలో ఉపాధి హామీ శ్రామికుడు లింగంపల్లి వీరభద్రరావు వడ దెబ్బకు పని దగ్గర స్పృహ కూలిపోయి ప్రాణాలు విడిచారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి రావలసిన స్కీములు లభించేలా ప్రభుత్వంతో మాట్లాడతాము అని వారి కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ ధర్నాలకోట శ్రీను,ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకుర్తి సూర్యనారాయణ,దొడ్డిపట్ల సుబ్బరాజు, కొప్పన కోటేశ్వరరావు,ధోని వెంకటేశ్వరరావు, దొంతంశెట్టి చంద్రశేఖర్,పెద్దిరెడ్డి వీరబాబు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# రెండేళ్ల కూటమి పాలనలో ప్రజలకు వెన్నుపోటు

- చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ కదం తొక్కిన వైకాపా శ్రేణులు
- కూటమి ప్రభుత్వ హామీల పత్రాలను తగలబెట్టి నిరసన వ్యక్తం చేసిన శ్రేణులు
- బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచన చేశారు రెండేళ్ల పాలనలో సంక్షేమం ,అభివృద్ధి శూన్యం
- డైవర్షన్ పాలిటిక్స్ కు కేరాఫ్ గా నిలుస్తున్న చంద్రబాబు చంద్రబాబు పరిపాలన అంటేనే మోసం
- ఉచిత గ్యాస్ సిలిండర్లకు ఎగనామం రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లు దొరకని దౌర్భాగ్య పరిస్థితి
- ఆడబిడ్డ నిధి పథకానికి ఊసే లేదు నిరుద్యోగ భృతి తో యువతకు మోసం
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలను తుంగలోకి త్రొక్కి ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచిందని రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి (పార్లమెంట్) , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. రెండేళ్ల పాలనలో చంద్రబాబు వైఖరికి నిరసనగా వెన్నుపోటు కు రెండేళ్లు కార్యక్రమాన్ని పొందూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ,పవన్ కల్యాణ్ ఎన్నికల ముందు ప్రజలను నమ్మించి సంతకాలు చేసిన బాండ్లు ,మేనిఫెస్టోలు ,పత్రికా ప్రకటనల కాపీలను దహనం చేశారు. అనంతరం దుంపల రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ తో ఇచ్చిన హామీలు కేవలం కాగితానికే పరిమితమయ్యాయన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు మహిళలకు ఆర్థిక భరోసా , రైతులకు పూర్తిస్థాయి మద్దతు విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పి ప్రతీ ఒక్క హామీని గాలికొదిలేశారన్నారు. కూటమి రెండేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనకబడిపోయిందన్నారు. బూటకపు మాటలతో అధికారంలోకి వచ్చి అభివృ ద్ధిని విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చా రన్నారు. అబద్ధం వంచన రెండు ఆయు ధాలుగా చేసుకుని రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రం లో 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల లోపు వయసున్న అర్హులైన ప్రతీ ఒక్క మహి ళకు నెలకు



రూ. 1500 చొప్పున ఇస్తా మని చెప్పి వంచన చేశార న్నారు. ప్రతీ సంవత్సరానికి 3 గ్యాస్ సిండర్లను ఉచి తంగా అంద జేస్తామని చెప్పి ఆంధ్ర రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ దొరకని దౌర్భాగ్య స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ. 20 వేలు ఇస్తామని చెప్పి రైతులకు వెన్నుపోటు పొడిచిందన్నారు. నిరుద్యోగ భృతి అందించకుండా ,ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేస్తున్నారని. మెగా డీఎస్సీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలను అణగదొక్కిందని మండిపడ్డారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో ప్రజలే తన ఓటు ద్వారా బుద్ధి చెప్తారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లోలుగు కాంతారావు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. సంక్షేమం ,అభివృద్ధిని విస్మరించి కక్ష సాధింపులే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పక్కన పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కూటమికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు కూన రమణమ్మ బాడాన వెంకట కృష్ణ బొడ్డేపల్లి గంగాధర్ కాదుర్ల వీర్రాజులోలు గు లక్షం నాయుడు వండాన సూరపు నాయుడు, అనకాపల్లి గోవింద్,మజ్జి గోపాల కృష్ణ , ఇప్పిలి రామారావు అనకాపల్లి రామకృష్ణ ,వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్ళు పై బ్రహ్మంగారి మఠం లో నిరసన కార్యక్రమం

**వైసిపి మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**




**బ్రహ్మంగారి మఠం - ప్రజాజ్యోతి జూన్ 4** బ్రహ్మంగారిమఠం మండలంలోని ఐదు రోడ్ల కూడలిలో ప్రభుత్వం వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు అంటూ గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారంటూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోను దహనం చేసిన వైసీపీ నాయకులు అనంతరం మండల అధ్యక్షులు రత్నకుమార్, ఉపాధ్యక్షులు ఎత్తపు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేశారు. వాలంటీర్లకు 10,000 జీతం ఇస్తానంటూ ఆశ చూపి మోసం చేశారన్నారు. ఎరువులు విపరీతమైన ధరలు పెంచి రైతులు నడ్డి విరిచారన్నారు. అమరావతిలో బోగస్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం తమ జోబును నింపుకుంటుందే తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. సచివాలయ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. బీసీలకు ప్రత్యేక హోదా కల్పిస్తామని వెన్నుపోటు పొడిచారన్నారు. మత్స్యకారులకు వేట నిషేధం సమయంలో ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పి వెన్నుపోటు పొడిచారన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రజలందరూ కూడా వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నటువంటి అబద్ధపు హామీలను చేస్తున్నటువంటి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ఎత్తపు సుబ్బారెడ్డి, దుగ్గి రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి సుబ్బరాజా, మాజీ ఎంపిటిసి మనోహరా చారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అలివర్, వైసిపి మండల వ్యవసాయ కార్మిక అధ్యక్షులు నారాయణరెడ్డి, నియోజవర్గ విద్యార్థి విభాగ నాయకులు బాలకృష్ణారెడ్డి, మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# షావోమీ నుంచి మిడ్‌రేంజ్ స్మార్ట్‌ఫోన్..

**ఇంటర్నెట్ డెస్క్:** చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ షావోమీ 17ు స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. కెమెరా అంటే ఇష్టపడే వారి కోసం లైకా భాగస్వామ్యంతో ట్రిపుల్ కెమెరాను ఇచ్చారు. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్, 6500ఎ్చఏ బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్టుతో మిడ్‌రేంజ్ సెగ్మెంట్‌లో వచ్చిన స్మార్ట్‌ఫోన్ విశేషాలివీ.. 6.59 అంగుళాల 1.5ఖ అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. 120ఎఓ రిఫ్రెష్ రేటు, 3500 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్ ఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్‌ఓఎస్ 3తో పనిచేస్తుంది. ఫోన్ వెనుక వైపు 50 ఎంపీ లైట్ ఫ్యూజియన్ 800 ప్రధాన కెమెరాం 50 ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాం 12 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. బ్లూటూత్



6.0, వైఫై 7 వంటి కనెక్టివిటీ సదుపాయాలు ఉన్నాయి. ఐపీ68 రేటింగ్ ఉంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్‌తో వస్తోంది. 6,500ఎ్చఏ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ం 22.5ఔ రివర్స్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. ధర విషయానికొస్తే.. శఋశీఎఱ 17ు రెండు వేరియంట్లలో లభిస్తుంది. 12+దీ ం 256+దీ వేరియంట్ ధర రూ.59,999, 12+దీం512+దీ వేరియంట్ ధర రూ.64,999గా కంపెనీ నిర్ణయించింది. జూన్ 10 నుంచి షావోమీ వెబ్‌సైట్, అమెజాన్, సంబంధిత రిటైల్ స్టోర్‌లలో ఈ స్మార్ట్‌ఫోన్లను విక్రయించనున్నారు. పరిచయ ఆఫర్ కింద హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డు హోల్డర్స్‌కు రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. లేదా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.5 వేల వరకు ఆఫర్ ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు హోల్డర్స్‌కు అదనంగా రూ.5 వేల వరకు క్యాష్‌బాక్‌ను కంపెనీ ఆఫర్ చేస్తోంది. 18 నెలల నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. ఏడాదిలోపు 60 శాతం వరకు బైబ్యాక్‌ను కూడా ఆఫర్ చేస్తోంది. నాలుగు నెలల స్పాటిఫై ప్రీమియం, మూడు నెలల యూట్యూబ్ ప్రీమియం, గూగుల్ ఏఐ ప్రో సదుపాయాలను ఉచితంగా అందిస్తోంది.

## రైతు భరోసా కేంద్రాలకు చేరిన సబ్సిడీ విత్తన వేరుశనగ



**కంబదూరు, జూన్ 4:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం కంబదూరు మండలంలోని గొల్లపల్లి, నుతిమడుగు రైతు భరోసా కేంద్రాలకు విత్తన వేరుశనగ కాయలు చేరుకున్నాయని వ్యవసాయ అధికారి (ఏవో) మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపల్లి రైతు భరోసా కేంద్రంలో హార్టికల్చర్ అధికారి సునీల్ నాయక్ వేరుశనగ ను క్షుణ్ణంగా పరిశీలించి సరుకును దించుకునే ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం రైతులతో కలిసి విత్తనాల నాణ్యతను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల పంపిణీ పారదర్శకంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

## ఈ వారంలో ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇక ఈ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ కీలక సమాచారం వెల్లడించింది. ఫలితాలను మరో 5 రోజుల్లోనే వెల్లడించనున్నట్లు తెలిపింది. అంటే జూన్ 10వ తేదీలోపు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు ఇంటర్ బోర్డు విడుదల చేయనుంది. ఈ మేరకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం, స్కానింగ్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన తుది సాంకేతిక కసరత్తు జరుగుతుంది. వచ్చే వారంలో ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా మే 12 నుంచి మే 21 వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు గరిష్ట స్థాయిలో మొత్తం 3,98,358 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫలితాలు వెలువడితేగానీ ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలవదు. దీంతోపాటు డిగ్రీ ప్రవేశాలు, ఇతర ఉన్నత విద్యా అడ్మిషన్ ప్రక్రియలు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఫలితాలను త్వరగా ప్రకటించాలని అధికారులు భావిస్తున్నారు. కాగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,98,358 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంట్లో జనరల్ విభాగంలో మొత్తం 3,69,294 మంది విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 28,703 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 2,67,141 మంది ఉండగా.. సెకండియర్ నుంచి 1,30,856 మంది విద్యార్థులు ఉన్నారు. అటు ఏపీలో మే 21వ తేది నుంచి మొదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 4వ తేదీతో అంటే నేటితో ముగియనున్నాయి.

## ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్ :** నటుడు ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రీసెంట్‌గా పవన్ కల్యాణ్ తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పడంపై ప్రకాష్ రాజ్ పరోక్షంగా పోస్ట్ చేయగా దీనికి తనదైన శైలిలో గట్టిగా ఆన్సర్ ఇచ్చారు గణేష్. 'రండి దొర రండి... కానీ వచ్చే ముందు ఉత్తుత్తినే వస్తున్నారా? పొత్తుతో వస్తున్నారా? లేదా సింగల్‌గా వస్తున్నారా? అది చెప్పి రండి. మీరొస్తానంటే మేమొద్దంటామా?' అంటూ పోస్ట్ చేశారు ప్రకాష్ రాజ్.దీనికి బండ్ల గణేష్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రకాష్ రాజ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రతీ దాంట్లో జోక్యం చేసుకునేందుకు మీరెవరు? అని ప్రశ్నించారు. 'నీకెందుకురా ప్రతీ దాంట్లో వేలు పెట్టడం? అసలు నువ్వెవడివి? తమిళోడివా? తెలుగోడివా, కన్నడోడివా? నీ ఊరు ఏది? నీ కథ ఏంటి? ప్రతీ ఊర్లో, ప్రతీ ఇష్యూలో దూరి జడ్జిమెంట్స్ ఇవ్వడానికి నువ్వేమైనా కలెక్టర్‌వా దేశ ప్రధానివా?ఎక్కడ చూసినా నువ్వే, ఏ విషయం వచ్చినా నువ్వే, నీ బతుక్కి పని లేకపోతే చూసుకో, కానీ అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు. ముందు నీ అడ్రస్ నువ్వు తెలుసుకో, తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చెయ్.' అంటూ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు కొందరు బండ్ల గణేష్‌కు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.



## అరుణాచలం బాలికపై గ్యాంగ్ రేప్

**హైదరాబాద్ :** అరుణాచల గిరి ప్రదక్షిణ బాటలో కేవలం ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు యువతులపై ఒకే దండగుల ముఠా అత్యంత అమానుషంగా సామూహిక అత్యాచారానికి పాల్పడింది. మే 30న ఒక వివాహితపై, ఆ మరుసటి రోజు మే 31న మరో 23 ఏళ్ల యువతిపై మారణాయుధాలతో దాడి చేసి, సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. అంతటితో ఆగకుండా బాధితులను నగ్నంగా వీడియోలు తీసి, డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేయడం, నగలు దోచుకోవడం వంటి దారుణాలు భక్తుల భద్రత ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది. పోలీసులు ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినప్పటికీ, పవిత్ర క్షేత్రంలో ఇలాంటి నేరాలు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.గడిచిన కొన్నేళ్లుగా అరుణాచలానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల కు చేరింది. ముఖ్యంగా ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే, దానికి అనుగుణంగా స్థానిక యంత్రాంగం మౌలిక వసతులు కానీ, సీసీటీవీ కెమెరాల నిఘా కానీ, తగినంత పోలీసు బలగాలను కానీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14 కిలోమీటర్ల పొడవైన గిరి ప్రదక్షిణ మార్గంలో కొన్ని ప్రాంతాలు, బైపాస్ రోడ్లు రాత్రి వేళల్లో పూర్తి చీకటి మయంగా మారుతున్నాయి. ఈ అంధకారాన్నే ఆసరాగా చేసుకుని స్థానిక జులాయిలు, గంజాయి ముఠాలు భక్తులను టార్గెట్ చేస్తున్నాయి.అరుణాచలానికి వచ్చే భక్తులలో అత్యధిక శాతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచే వస్తున్నారు. స్థానిక భాష రాకపోవడం ఇతర రాష్ట్రాల భక్తులకు ఒక పెద్ద శాపంగా మారుతోంది. గిరి ప్రదక్షిణ దారిలో ఆటో డ్రైవర్లు, లాడ్జీల నిర్వాహకులు, చిరువ్యాపారులు భక్తులను నిలువునా దోచుకుంటున్నా ప్రశ్నించే నాథుడు కరువయ్యాడు. భాషా సమస్య వల్ల భక్తులు ఏదైనా ఆపద వస్తే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడాల్సి వస్తోంది. ఇతర రాష్ట్రాల యాత్రికుల పట్ల స్థానిక సిబ్బంది చూపే ఉపేక్షా భావం వల్లే నేరస్థులకు మరింత ధైర్యం పెరుగుతోందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వం అలర్ట్ - సీఎం విజయ్ కఠిన ఆదేశాలు

ఈ అమానుష ఘటనలపై తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో నూతన ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా స్పందించారు. అరుణాచలం ఘటనపై ఉన్నత స్థాయి నివేదిక కోరిన సీఎం, నిందితులపై కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళల రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ.. గిరి ప్రదక్షిణ మార్గమంతటా అదనపు పోలీసు బలగాలతో అవుట్ పోస్టులను, నిరంతర పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

# 'పెద్ది' మూవీ రివ్యూ అండ్ రేటింగ్

**టైటిల్ : పెద్ది**
**నటీనటులు: రామ్ చరణ్, జాన్వీ కపూర్, జగపతి బాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు**
**నిర్మాత: సతీష్ కిలారు**
**సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్**
**రచన-దర్శకత్వం: బుచ్చిబాబు**
**సంగీతం: ఏఆర్ రెహమాన్**
**సినిమాటోగ్రఫీ: ఆర్.రత్నవేలు**
**ఎడిటింగ్: నవీన్ నూలి**
**విడుదల తేది: జూన్ 4, 2026**

గ్లింప్స్‌తోనే అంచనాలు పెంచేసిన చిత్రం 'పెద్ది'. గేమ్ ఛేంజర్ లాంటి డిజాస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి వస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఉప్పెన లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఐదేళ్ల గ్యాప్‌తో బుచ్చిబాబు తీసిన సినిమా కూడా ఇదే. చాలా కాలం తర్వాత ఏఆర్ రెహమాన్ సంగీతం అదించిన తెలుగు చిత్రం ఇదే కావడం మరో ప్రత్యేకం. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. మరి ఆ అంచనాలకు, ఆసక్తికి దీటుగా ఈ చిత్రం ఉందా? ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించింది? రివ్యూలో చూద్దాం.

**కథేంటంటే..**

1990 నేపథ్యంలో సాగే కథ ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో కొండ కింద ఓ ఊరు ఉంటుంది. అక్కడ 450 కుటుంబాలు, 1800 మంది జనాభా ఉన్నా.. ఆ ఊరికి గుర్తింపే ఉండదు. ఆ ఊర్లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే గుర్తింపుతో పాటు కాలి నడక ప్రయాణం తప్పుతుందని, అదే ఊరికి చెందిన అప్పల సూరి(జగపతిబాబు) 30 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంటాడు. మరోవైపు ఆ ఊరికి చెందిన యువకుడు పెద్ది(పెద్ది) కూలీ పని చేస్తూ.. డబ్బుల కోసం క్రికెట్ ఆడుతుంటాడు. ఆరు బంతులకు ఆరు సిక్సులు కొట్టడం ఆయన స్పెషాలిటీ. క్రికెట్‌లో విజయనగరం యువత మొత్తానికి ఫేవరేట్ అయిన పెద్ది..ఓ కారణంగా ఆ ఆటను వదిలేసి ప్రాణాలను పణంగా పెట్టి కుస్తీ నేర్చుకుంటాడు. గౌర్నాయుడు(శివరాజ్‌కుమార్) శిక్షణలో కుస్తీ పోటీల్లో నేషనల్ వరకు వెళ్తాడు. మరి నేషనల్ పోటీల్లో పెద్ది గెలిచాడా లేదా? తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ఆటను ఎందుకు వదుకోవాల్సి వచ్చింది? కుస్తీ, క్రికెట్‌తో పాటు మరో ఆట కూడా ఎందుకు ఆడాల్సి వచ్చింది? ఆ ఆట ఏంటి? అసలు పెద్ది లక్ష్యం ఏంటి? అది నెరవేరిందా లేదా? ఈ కథలో అచ్చీయమ్మ( జాన్వీ కపూర్), రామ్ బుజ్జి( దివ్యేందు శర్మ) పాత్రలు ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే...**

గుర్తింపు కోసం ఓ యువకుడు చేసే క్రీడా పోరాటమే ఈ పెద్ది కథ. దర్శకుడు బుచ్చిబాబు స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఎమోషనల్ స్టోరీ రాసుకున్నాడు. స్పోర్ట్స్ డ్రామా అయినప్పటికీ ఈ కథలో ఓ ప్రత్యేకత ఉంది. హీరో ఒక ఆటకే పరిమితం కాదు. క్రికెట్‌తో తెరపై ఎంట్రీ ఇచ్చి, కుస్తీతో ఆకట్టుకొని, అథ్లెట్‌గా ప్రేక్షకుల హృదయాలను గెలుస్తాడు. మూడు విభిన్నమైన క్రీడల్నీ తీసుకున్న బుచ్చి బాబు.. వీటి మధ్యలో ఓ ఎమోషనల్ కథ చెప్పాడు. ఆ కథ ఊహకందేలా సాగడమే ఇక్కడ కొంతవరకు మైనస్. అయితే రామ్ చరణ్ నటన, రెహమాన్ నేపథ్య సంగీతం ఆ మైనస్‌ని కొంతవరకు కప్పిపుచ్చాయనే చెప్పాలి.

2016లో కథ ప్రారంభం అవుతుంది. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కి కేవలం 2 ఒలింపిక్స్ పథకాలే రావడంతో క్రీడా శాఖ మంత్రి అధికారులపై సీరియస్ అవ్వడం.. వచ్చే పోటీల్లోపు మెరికాల్లాంటి కుర్రాళ్లను తయారు చెయమని ఆదేశించడం.. ఓ అధికారి(బోమన్ ఇరానీ) విజయనగరం రావడం.. అక్కడ పెద్ది పేరు విని..అతని గురించి తెలుసుకునేందుకు ఆ ఊరికి చెందిన ఓ వ్యక్తితో కలిసి ప్రయాణం చేసినప్పటి నుంచి అసలు కథ ప్రారంభం అవుతుంది. ఆ ఊరి వ్యక్తి పెద్దికి భారీ ఎలివేషన్ ఇస్తూ.. స్టోరీని ప్రారంభిస్తాడు. అయితే కేజీయఫ్ తర్వాత ఇలా హీరో కథని ఎలివేషన్ ఇస్తూ, ముక్కలు ముక్కలుగా చెప్పడం రొటీన్‌గా మారింది. అందుకే పెద్ది ప్రారంభం అంత ఆసక్తికరంగా అనిపించదు. ఎప్పుడైతే పెద్ది పాత్ర ఎంట్రీ ఇచ్చి గ్రౌండ్‌లో సిక్సర్ కొడతాడో.. అప్పటి నుంచి కథనం ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. ఒకవైపు పెద్ది క్యారెక్టర్ ఎలా ఉంటుందో చెబుతూనే.. మరోవైపు అప్పల సూరి పాత్ర ద్వారా ఊరి సమస్య చూపించి.. అసలు సంఘర్షణ ఏంటనేది మొదటి నుంచే ప్రేక్షకుడికి అర్థమయ్యేలా చెప్పుకొచ్చాడు. అయితే అచ్చీయమ్మగా జాన్వీ ఎంట్రీ, ఎన్నికల ప్రచారం.. ముద్దు సీన్.. ఇవేవి అంతగా ఆకట్టుకోవు. అసలు కథకు ఈమె పాత్రకు సంబంధమే ఉండదు. జగపతి బాబు పాత్రకు సంబంధించిన సన్నివేశాలు ఎమోషనల్‌గా సాగుతాయి. పోలీస్ స్టేషన్ సీన్‌తో హీరో మెయిన్ ట్రాక్ ఎక్కుతాడు. ఇంటర్వెల్ సీన్ ని దర్శకుడు చక్కగా ప్లాన్ చేశాడు.

ఫస్టాఫ్ మొత్తం పక్కా కమర్షియల్ మీటర్‌లో తీర్చిదిద్దిన బుచ్చిబాబు.. సెకండాఫ్‌ని మాత్రం వాటిని పట్టించుకోకుండా చెప్పాల్సిన పాయింట్‌పై మాత్రమే ఫోకస్ పెట్టాడు. ద్వితియార్థంలో వచ్చే కుస్తీ ఎపిసోడ్స్ అన్ని ఆకట్టుకుంటాయి. ఒకవైపు కుస్తీ పోటీలు జరుగుతుండగానే కీలక మలుపు రావడంతో కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఢిల్లీ ఎపిసోడ్.. ప్రమోషన్స్‌లో చెప్పినంత గొప్పగా ఏమి ఉండదు. కానీ ఊరి గుర్తింపు కోసం హీరో తీసుకునే కఠిన నిర్ణయం మాత్రం హృదయాలను హత్తుకుంటుంది. క్రీడలకు సంబంధించిన ఎపిసోడ్స్ విషయంలో దర్శకుడు చాలా వరకు సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నాడు. అయినా కూడా తెరపై సహజంగానే కనిపిస్తాయి. ప్రీక్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ వరకు కథనం ఎమోషనల్‌గా సాగుతుంది.

**ఎవరెలా చేశారంటే..**

రామ్ చరణ్ వన్ మ్యాన్ షో ఇది. క్రికెటర్‌గా, కుస్తీ ఆటగాడిగా, అథ్లెట్‌గా మూడు విభిన్నమైన పాత్రలతో కనిపించిన చరణ్..ప్రతి పాత్రలోనూ వేరియేషన్ చూపించి ఆకట్టుకున్నాడు. ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం ప్రతి ఫ్రేములోనూ కనిపిస్తుంది. అప్పల సూరి పాత్రతో జగపతి బాబు ఒదిగిపోయాడు. అయితే ప్రమోషన్స్‌లో ఇచ్చినంత ఎలివేషన్స్ మాత్రం సినిమాలో లేవు. కుస్తీ గురువు గౌర్నాయుడు పాత్రకు శివరాజ్‌కుమార్ న్యాయం చేశాడు. ఇక అచ్చియమ్మగా జాన్వీ కపూర్ తెరపై కనిపించేంది కాసేపే అయినా తనదైన నటనతో ఆకట్టుకుంది. తెరపై అందంగా కనిపించింది. కొన్ని చోట్ల ఆమె నటన అతిగా అనిపిస్తుంది. అలాగే అసలు కథకి ఆమె పాత్రకు సంబంధమే ఉండదు. హీరోయిన్ అన్నాక కథకు కొంత లింకు చేయాలి అన్నట్లుగా.. కొంతవరకు అలా చూపించారంతే. రామ్ బుజ్జిగా దివ్యేందుతో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర నటించారు. సాంకేతికంగా సినిమా బాగుంది. ఏఆర్ రెహమాన్ నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన బలం. పాటలు బాగున్నాయి. రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమా స్థాయిని పెంచేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ పనితీరు బాగుంది. ఎడిటింగ్ పర్వాలేదు. నిర్మాణ విలువలు బాగున్నాయి.



## రవితేజ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. రాబోతున్న 'ఇరుముడి' పవర్‌ఫుల్ థీమ్ సాంగ్!

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ (ఒష్టవ ఎముతీ శీట ×తీబఎబఎఱ) ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఇందులో రవితేజ ఒక ఎమోషనల్ తండ్రి పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కూతురి కోసం ఒక తండ్రి పడే తపన, మద్యపానానికి దూరమై అయ్యప్ప దీక్ష స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో సాగే ఒక ఎమోషనల్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురిగా కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఆగస్టు 2026లో థియేటర్లలోకి రానుంది.

## ప్రశాంత్ నీల్‌కి జూనియర్ ఎన్టీఆర్ బర్త్‌డే విషెస్..

### వైరల్ అవుతున్న పోస్ట్!



ఇండియన్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే డ్రాగన్ సినిమాను గుర్తుచేస్తూ.. ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్ అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (గారూ) అని సంబోధించడం ఇరు భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## యాక్షన్ కింగ్ ఇంట్లో పెళ్లి సందడి .. అర్జున్ సర్జా చిన్న కుమార్తె అంజనా వివాహంపై జోరుగా ప్రచారం




సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా కుటుంబంలో త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన చిన్న కుమార్తె అంజనా సర్జా ఈ ఏడాది అక్టోబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై అర్జున్ కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.కన్నడ చిత్రసీమలో హీరోగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన అర్జున్ సర్జా, తెలుగు మరియు తమిళ భాషల్లోనూ ఎన్నో విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, నిర్మాతగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఇక కుటుంబ పరంగా కూడా తన కుమార్తెలకు మంచి భవిష్యత్తు అందించిన తండ్రిగా ప్రశంసలు అందుకుంటున్నారు.తెలుగు వార్తలు అర్జున్ పెద్ద కుమార్తె ఐశ్వర్య సర్జా సినీ రంగంలో నటిగా రాణిస్తుండగా, చిన్న కుమార్తె అంజనా సర్జా మాత్రం పూర్తిగా భిన్నమైన రంగాన్ని ఎంచుకున్నారు. న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో చదువుకున్న అంజనా ప్రస్తుతం ఫ్యాషన్ డిజైనర్‌గా, వ్యాపారవేత్తగా మంచి గుర్తింపు సంపాదించారు. ఆమె స్థాపించిన 'సాా=జీూూ' బ్రాండ్ పర్యావరణహిత లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్స్ తయారీలో ప్రత్యేక గుర్తింపు పొందింది. పండ్ల వ్యర్థాలు, యాపిల్, పైనాపిల్, కాక్టస్ వంటి సహజ పదార్థాలతో రూపొందించే ఈ బ్యాగ్స్ అంతర్జాతీయ మార్కెట్లో ఆదరణ పొందుతున్నాయి. వ్యక్తిగత జీవితానికి వస్తే, అంజనా గత 13 సంవత్సరాలుగా ఓ అమెరికన్ యువకుడితో ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో చదువుకునే సమయంలో ప్రారంభమైన ఈ పరిచయం ప్రేమగా మారి, కాలక్రమేణా మరింత బలపడింది. గత ఏడాది ఇటలీలోని అందమైన పర్యాటక ప్రాంతం లేక్ కోమోలో కుటుంబ సభ్యుల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. ఈ వేడుకను అత్యంత ప్రైవేట్‌గా నిర్వహించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.ప్రస్తుతం సోషల్ మీడియాలో వినిపిస్తున్న కథనాల ప్రకారం, అంజనా మరియు ఆమె కాబోయే జీవిత భాగస్వామి అక్టోబర్ నెలలో వివాహం చేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పెళ్లి ఏర్పాట్లు కూడా ప్రారంభమైనట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ వార్తలపై అర్జున్ సర్జా కుటుంబం నుంచి ఎలాంటి అధికారిక క్లారిటీ రాలేదు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,